


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 28-06-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 238 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ఐదు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన మోడీ



భోపాల్ : ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం ఐదు వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. మధ్యప్రదేశ్‌లో ఈ ఏడాది చివరలో జరగబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని ప్రధాని బుధవారం రాణి కమలపాటి రైల్వే స్టేషన్‌లో రెండు వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. భోపాల్ నుండి ఇండోర్, ఇండోర్ నుండి జబల్‌పూర్‌కి వెళ్లే రైళ్లను మోడీ ప్రారంభించారు. ఇక మరో మూడు రైళ్లు.. మడ్గావ్ (గోవా)– ముంబై, ధార్వార్వాడ్– బెంగళూరు, హతియా – పాట్నా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ సందర్భంగా ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై ప్రధాని మోడీ సోమవారం ట్వీట్ చేశారు. 'ఈ రైళ్లు మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, బీహార్, జార?ండ్ రాష్ట్రాలకు అనుసంధానమై అభివృద్ధి చెందేందుకు దోహదపడనున్నాయి' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మధ్యప్రదేశలో జరిగిన ఈ రైళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, మధ్యప్రదేశ్ గవర్నర్ మంగూభారు పటేల్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రులు నరేంద్రసింగ్ తోమర్, జ్యోతిరాదిత్య సింధియాలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కాగా, ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మోడీ భోపాల్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం హెలికాప్టర్‌లో రాణి కమలపాటి రైల్వే స్టేషన్‌కి హెలికాప్టర్‌లో చేరుకోవాలి. కానీ అక్కడ వాతావరణ పరిస్థితులు అననుకూలంగా ఉండడంతో రోడ్డుమార్గంలోనే రైల్వేస్టేషన్‌కి చేరుకున్నారని మధ్యప్రదేశ్ రాష్ట్ర బిజెపి మీడియా ఇన్‌ఛార్జి ఆశిష్ అగర్వాల్ తెలిపారు. ఇక ఈ కార్యక్రమం అనంతరం మోడీ బూత్ లెవల్ ఉన్న పది లక్షల బిజెపి కార్యకర్తలతో వర్చువల్‌గా సంభాషించనున్నారని ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు విష్ణు దత్ శర్మ వెల్లడించారు. ఇక 'మేరా బూత్ సబ్సే మజ్‌బూత్' క్యాంపెన్‌లో దేశవ్యాప్తంగా బూత్ లెవల్లో సమర్థవంతంగా కృషి చేసిన మూడు వేల మందితో బిజెపి కార్యకర్తలతో మోడీ రేపు సంభాషించనున్నట్లు విష్ణుదత్ పేర్కొన్నారు.

## ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో విజయసాయి రెడ్డి భేటీ



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్ ): రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్రానికి సంబందించి పలు అంశాలపై చర్చించారు. అనంతరం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను ఆమెకు అందజేశారు.

## భాజపా పాలన మరో ఆరు నెలలే..

### ఇప్పటికే ఓటమిని పసిగట్టేసింది



కోల్‌కతా: కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం మరో ఆరు నెలలే ఉంటుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి– మార్చిలో సార్వత్రిక ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. స్థానికంగా పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జల్‌పాయిగుడిలో మమతా ప్రసంగించారు. విధి నిర్వహణలో బీఎస్‌ఎఫ్ సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని.. ఎందుకంటే రేపు భాజపా అధికారంలో ఉండకపోవచ్చని వ్యాఖ్యానించారు. 'భాజపా అధికారం ఆరు నెలలు మాత్రమే. తదుపరి లోక్‌సభ ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరి– మార్చిలో జరుగుతాయి. ఓటమిని ముందుగానే పసిగట్టిన భాజపా.. కొన్ని వర్గాలను

తరువాయి 2లో..

## దేశ సమగ్రతకు

### 'దేశద్రోహ చట్టమే' కీలక సాధనం..



దిల్లీ: దేశద్రోహ చట్టం తొలగించాలనే విషయంపై కొంతకాలంగా దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో లా కమిషన్ ఛైర్మన్ జస్టిస్ రితు రాజ్ అవస్థి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ నుంచి కేరళ, పంజాబ్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. దేశ భద్రత, సమగ్రతను రక్షించేందుకు ఇదే కీలక సాధనమని స్పష్టం చేశారు. పీటీఐ

తరువాయి 2లో..

## తెలంగాణలో పార్టీ కోసం ఎవరెవరు

## ఏం చేశారో నాకు తెలుసు




దిల్లీ: పార్టీ కోసం ఎవరెవరు ఏం చేశారో, చేస్తున్నారో తనకు తెలుసని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. మంగళవారం దిల్లీలో జరిగిన తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహ కమిటీ సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. " విభేదాలు ఉంటే రాష్ట్ర ఇన్‌ఛార్జితో లేదా నాతో మాట్లాడండి. ఎట్టి పరిస్థితుల్లో బయట మాట్లాడొద్దు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం అధిష్ఠానమే తీసుకుంటుంది. పార్టీ కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలి" అని రాష్ట్ర నేతలకు రాహుల్ గాంధీ సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణపై పార్టీ అధిష్ఠానంతో చర్చించినట్లు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాచరణను ప్రారంభించినట్లు ఆయన ప్రకటించారు. దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహ కమిటీ

తరువాయి 2లో..

## అధికారంలోకి వస్తే

## తూర్పుకాపుల లెక్కలు తీస్తాం

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



భీమవరం, (విజయభాను న్యూస్) : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం తనకు బలమైన జ్ఞాపకాలను ఇచ్చిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్

తరువాయి 2లో..

## బేతవోలు రామబ్రహ్మంకు కేంద్ర సాహిత్య అకాడమీ భాషా సమ్మాన్ అవార్డు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ప్రముఖ రచయిత బేతవోలు రామబ్రహ్మం కేంద్ర సాహిత్య అకాడమీ భాషా సమ్మాన్ అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డుతో పాటు రూ.లక్ష నగదు, తామ్రపత్రాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ అందించనుంది. సంస్కృతం, తెలుగు భాషల్లో ఆయన పలు రచనలు చేశారు. 34కు పైగా భాష, వ్యాకరణ గ్రంథాలు రాశారు. 1948లో పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్లలో జన్మించిన ఆయన గతంలో అనువాదంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు.






## కేజీహెచ్ లో సోలార్ పవర్ ప్లాంట్

- సి.ఎస్.ఆర్ లో భాగంగా రూ.50 లక్షలతో నిర్మించనున్న ఆర్సెలార్ మిట్టల్
- నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్
- జిల్లా ఇంఛార్జి మంత్రి విడదల రజని చేతుల మీదుగా ఎం.ఓ.యు.



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** సి.ఎస్.ఆర్ కింద కింగ్ జార్జ్ హాస్పిటల్ ( కేజీహెచ్ ) లో 50 లక్షల విలువైన సోలార్ పవర్ ఏర్పాటు నిమిత్తం ఎంవోయూ కార్యక్రమం జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని ఆధ్వర్యంలో జరిగింది . మంగళవారం ఉదయం గాజువాక మండలం, కణితి యుపిహెచ్సి ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎంవోయూ కార్యక్రమం జరిగింది. కింగ్ జార్జ్ హాస్పిటల్ , ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ తో కెజిహెచ్‌లోని సిఎస్ఆర్ బ్లాక్ రూఫ్ టాప్‌లో సౌర విద్యుత్‌ను ఇన్‌స్టాలేషన్ చేయడానికి ఎంఒయుపై సంతకం జరిగింది. ఎంఓయూపై AMNS వైజాగ్ అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. రవీంద్రనాథ్ మరియు KGH సూపరింటెండెంట్ పి. శివానంద మంత్రి విడదల రజిని సమక్షంలో సంతకాలు చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ ) కింద వైజాగ్ అసెట్‌కు చెందిన ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ చేపట్టిన ఈ సోలార్ పవర్ ఇన్‌స్టాలేషన్ ద్వారా కేజీహెచ్ లో విద్యుత్ ఖర్చును తగ్గించడంలో సహాయపడుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, D.S.వర్మ, AMNS ఇండియా లిమిటెడ్ హెడ్–బీఅడ్మిన్, వైజాగ్ అసెట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి సింహాద్రి ఆన్‌సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్




పరవాడ:- సంకల్ప్ బిల్డింగ్‌లో ఆన్‌సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించబడింది, అత్యవసర సంసిద్ధత, సిస్టమ్ పనితీరు మరియు ఎన్ డి ఆర్ ఎఫ్,సి ఎస్ ఎఫ్ , అగ్నిమాపక మరియు భద్రత వంటి వివిధ విభాగాల మధ్య సమన్వయం, అత్యవసర సమయంలో పరస్పర సహాయ పథకం సభ్యులు స్టీల్ ప్లాంట్ మరియు హిందూజా పవర్ ప్లాంట్ నుంచి హాజరయ్యారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా సంకల్ప్ భవనం పాక్షికంగా కూలిపోవడంతో బాధితులు భవనం లోపల చిక్కుకుపోవడంతో సంకల్ప్ వద్ద మాన్యువల్ కాల్ పాయింట్‌ని అనుకరించడం ద్వారా మెగా మాక్ డ్రిల్ 9:43 గంటలకు ప్రారంభమైంది.

ఎన్ డి ఆర్ ఎఫ్ బృందంతో పాటు సిఐఎస్ఎఫ్ ఫైర్ అండ్ సెక్యూరిటీ చిక్కుకున్న బాధితులను సకాలంలో గుర్తించగలిగారు మరియు స్క్వాడ్ సహాయంతో 6 మందిని రక్షించారు.

సంకల్ప్ "0" మీటర్ల ప్రాంతంలో మాక్ డ్రిల్ డి బ్రీఫింగ్ సమావేశం జరిగింది, అక్కడ జిఎం - సేఫ్టీ రామ్ ప్రసాద్, చిన్నారావు, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, సురేష్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివ శంకర్ రెడ్డి, జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీలకు చెందిన ప్రభాకర్, డిప్యూటీ కమాండెంట్, సిఐఎస్ఎఫ్ ఫైర్ అండ్ సెక్యూరిటీ, పాల్గొని అభివృద్ధి కోసం తమ పరిశీలనలను పంచుకున్నారు.

సంజయ్ కుమార్ సిన్హా, సీజీఎం - సింహాద్రి మరియు డిపి పాత్ర, జిఎం ఎమర్జెన్సీ టీమ్‌ని ఉద్దేశించి ప్రసంగించారు మరియు తరువాత కృతజ్ఞతలు తెలియజేసారు.

# మెషిన్ లెర్నింగ్ పై గీతం ఎఫ్‌డిపి

సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్)** :మెషిన్ లెర్నింగ్ పై అధ్యాపకులకు, పరిశోధకులకు అవగాహన కల్పించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంగళవారం ప్రారంభంమైంది. ఐఐటి గౌహతి తో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐఐటి గౌహతి ప్రొఫెసర్ డాక్టర్ గౌరవ త్రివేధి విఎల్ఎస్ఐ మరియు కంప్యూటర్ రంగాలలో మెషిన్ లెర్నింగ్‌కు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్ మాట్లాడుతూ ఇమేజ్ ప్రోసెసింగ్‌లో మెషిన్ లెర్నింగ్ ప్రాధాన్యత పెరుగుతోందని తెలిపారు. ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జె.బి.సెవెన్త్‌లైన్, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ ఐ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# 5వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోనల్ కార్యాలయం-5 (జ్ఞానాపురం) కాన్వెంట్ జంక్షన్ పరిధిలో గల పెట్రోల్ బంక్ (పాత ఐఓసిఎల్ బంకు) తేది 14.07.2023 ఉదయం 11 గంటలకు 5వ జోనల్ కార్యాలయం జ్ఞానాపురం నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారు నిర్ణయించిన ప్రకారం పాట ఖరారు కాబడిన తర్వాత పాట మొత్తంలో నాలుగో వంతు సొమ్ము జిఎస్టి తో కలిపి ధారావత్తు పోగా మిగిలిన సొమ్ము జీఎస్టీతో కలిపి డి.డి. ద్వారా గాని బ్యాంకు గ్యారెంటీ గాని ఇవ్వవలెను. తదుపరి వివరాల కొరకు 5వ జోనల్ కార్యాలయం జ్ఞానాపురం నందు పర్యవేక్షణ పని దినములలో సంప్రదించవచ్చునని తెలియజేశారు.

# ఎన్నికలకు ముందే అద్వితీయ ప్రగతి సాధించిన ఏపీ

- పరిపాలనా వికేంద్రీకరణతో ప్రజల ముంగిటకు ప్రభుత్వం
- 11.23% వృద్ధి తో దూసుకుపోతున్న ఏపీ
- పారిశ్రామికాభివృద్ధికి వినూత్న ప్రాజెక్టులు

**- ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి**



అమరావతి (విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభకు ఎన్నికలు జరగడానికి 9 నెలల ముందు రాష్ట్రం ప్రగతిపథంలో ఉరకలు పెడుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో నాలుగేళ్ల క్రితం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన కృషి అన్ని రంగాల్లో సత్ఫలితాలు ఇస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ అంశానికి సంబంధించి పలు విషయాలు వెల్లడించారు. సాధారణంగా ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయనగా ఏ రాష్ట్రంలోని పాలకపక్షమైనా విజయాలు, వైఫల్యాలు బేరీజు వేసుకుంటూ ఆందోళనతో ముందుకు నడుస్తుందని అయితే ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూర్తి విశ్వాసంతో, విజయోత్సాహంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో 98.5 శాతం నెరవేర్చామని మూడున్నర నెలల క్రితం సీఎం చెప్పిన మాటలు అక్షర సత్యాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అన్ని రంగాల్లో ప్రభుత్వం తెచ్చిన మార్పుల ఫలితంగా ఏపీ 11.23 శాతం వృద్ధిని నమోదు చేసుకుందని అన్నారు. వివిధ సంక్షేమ పథకాల కింద ప్రజలకు రూ.1,97,473 కోట్ల సొమ్ము అందజేసి ఈ ఏడాది బడ్జెట్ నాటికి ఏపీ సర్కారు నగదు బదిలీలో కొత్త రికార్డు సృష్టించిందని అన్నారు. క్షేత్రస్థాయిలో ఐదున్నర కోట్ల ఆంధ్రులకు మేలు జరిగేలా 13 జిల్లాలను 26కు, 51 రెవెన్యూ డివిజన్లను 76కు పెంచిందని గుర్తుచేశారు. అలాగే టీడీపీ హయాంలో వైద్యకళాశాలలు 11 ఉండగా కొత్తగా 17 మెడికల్ కాలేజీలు రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోందని అన్నారు. ఈ క్రమంలో వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి సమంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటోందని తెలిపారు.

**పారిశ్రామికాభివృద్ధికి వినూత్న ప్రాజెక్టులు.....**

అలాగే తోటి తెలుగు రాష్ట్రంతో పోల్చితే చారిత్రక కారణాల వల్ల పారిశ్రామిక రంగంలో అంత ముందు లేని ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మార్చేసే ప్రాజెక్టును వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోందని విజయసాయి రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బంగాళాఖాతం తీరం వెంబడి 800 కిలో మీటర్ల పొడవున విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్ (వీసీఐసీ) నిర్మాణం పూర్తయితే నవ్యాంధ్ర దక్షిణాదిలో పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని చెప్పారు. భారత దేశపు తొలి కోస్తా కారిడార్ అయిన తూర్పు తీర ఆర్థిక కారిడార్ (ఈసీఈసీ)లో అంతర్భాగంగా వీసీఐసీ ఏర్పాటవుతోందని వివరించారు. ఈ ఆర్థిక కారిడార్ ను ఉపయోగించుకుని ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఆర్థిక సంబంధాలు గణనీయంగా పెంచుకోవచ్చు. 'మేకిన్ ఇండియా' లక్ష్య సాధనకు వీసీఐసీ ఎంతగానో ఉపకరిస్తుందని, ఈ కోస్తా కారిడార్ అభివృద్ధి ప్రణాళికలో కీలక భాగాలుగా విశాఖపట్నం, మచిలీపట్నం, దొనకొండ, యేర్పేడు, శ్రీకాళహస్తి పారిశ్రామిక కేంద్రాలు పనిచేస్తాయని ఆయన తెలిపారు. 2019 నాటికి లక్షా పది వేలకు పైగా ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార (ఎంఎస్ ఎంఈ) యూనిట్ల సంఖ్య ఈ నాలుగేళ్లలో దాదాపు లక్షా 56 వేలకు పెరిగిందని గుర్తుచేశారు. అధికార వికేంద్రీకరణ, ప్రజా సేవల విస్తరణలో భాగంగా ఏర్పాటు చేసిన పదిహేను వేలకు పైగా గ్రామ, వార్డు సచివాలయాలు, దాదాపు 11 వేల రైతు భరోసా కేంద్రాలు ప్రజలకు ఆరు వందలకు పైగా పౌర సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్సీ సర్కారు పేరును తెలుగునాట చిరస్థాయిగా నిలిపే వాటంటీర్ల వ్యవస్థ ఎంతో డైనమిక్ పాత్ర పోషిస్తోందని మునుపెన్నడూ కనీవినీ ఎరగని రీతిలో 2,65,000 మంది వాలంటీర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వినూత్న రీతిలో సేవలందిస్తున్నారని చెప్పారు. ప్రతి 50 ఇళ్లకు ఒకరు చొప్పున ఈ వాలంటీర్లు ఆంధ్ర జనానికి ఆసరాగా నిలుస్తున్నారని వివరించారు. ఈ కొత్త సేవల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకు వచ్చినట్టయిందని వివరించారు. అసెంబ్లీ ఎన్నికలకు సరిగ్గా 9 నెలల ముందు ఇంత చలనశీలతతో, ప్రగతిశీలంగా పనిచేస్తున్న పాలకపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ 2024 ఏపీ శాసనసభ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధిస్తుందన్నది ఆంధ్రప్రజల నోట ఈ మధ్య పదే పదే వినిపిస్తున్న మాట అని విజయసాయి రెడ్డి అన్నారు.

## దేశ సమగ్రతకు 'దేశద్రోహ చట్టమే' కీలక సాధనం..

వార్తాసంస్థకు ఇంటర్వ్యూలో ఈ విధంగా మాట్లాడారు.

దేశద్రోహ చట్టాన్ని పునరుద్ధరించాలని లా కమిషన్ నేతృత్వంలోని కమిటీ ఇటీవల చేసిన సిఫార్సును జస్టిస్ రితు రాజ్ అవస్థి సమర్థించారు. అయితే, ఇది దుర్వినియోగం కాకుండా తగిన రక్షణలు కూడా ప్రతిపాదించామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలన నిరోధక చట్టంతోపాటు జాతీయ భద్రతా చట్టం ఉన్నప్పటికీ.. భిన్న పరిస్థితుల దృష్ట్యా దేశద్రోహ చట్టం కూడా అవసరమన్నారు. వలసవాద చట్టమని చెప్పి.. దీన్ని తొలగించడానికి ఎటువంటి కారణాలు కనిపించలేదన్నారు. దేశ ద్రోహానికి సంబంధించి అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, నెదర్లాండ్, ఇర్లాండ్, స్పెయిన్, నార్వే, మలేసియాలలో ఏదో ఒక రూపంలో ఇటువంటి చట్టం ఉందని జస్టిస్ రితు రాజ్ అవస్థి స్పష్టం చేశారు. ఇదిలాఉంటే, దేశద్రోహ చట్టానికి సంబంధించిన భారతీయ శిక్షాస్మృతిలోని 124ఏ సెక్షన్‌ను పునరుద్ధరించాల్సిందేనని లా కమిషన్ ఇటీవల కేంద్రానికి ఇచ్చిన నివేదికలో స్పష్టం చేసింది. అయితే కొన్ని సవరణలు చేయడంద్వారా ఈ సెక్షన్‌పై మరింత స్పష్టతనివ్వాల్సి ఉందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్‌వాల్‌కు 22వ లా కమిషన్ ఛైర్మన్ జస్టిస్ రితు రాజ్ అవస్థి నేతృత్వంలోని కమిటీ ఓ నివేదిక సమర్పించింది.

## అధికారంలోకి వస్తే తూర్పుకాపుల లెక్కలు తీస్తాం

అన్నారు. తూర్పుకాపుల సంక్షేమానికి బీజం ఇక్కడే పడిందని చెప్పారు. 'వారాహి యాత్ర'లో భాగంగా భీమవరంలో తూర్పుకాపు రాష్ట్రస్థాయి నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను తెలుసుకునే కార్యక్రమమే జనవాణి అని చెప్పారు. తూర్పుకాపులు తమ సమస్యలు చెప్పినప్పుడు క్షుణ్ణంగా విన్నానని, వారి క్షోభను దగ్గరి నుంచి చూశానని అన్నారు. "వంశధార నిర్వాసితుల్లో ఎక్కువమంది తూర్పుకాపులే. వాళ్లు ఎక్కువగా వలసలు వెళ్తున్నారు.

దేశంలో ఏ నిర్మాణం వెనుకైనా ఉత్తరాంధ్ర తూర్పు కాపులున్నారు. వారి జనాభాపై ఒక్కో ప్రభుత్వం ఒక్కో లెక్క చెబుతోంది. ఏ ప్రాతిపదికన లెక్కలు చెబుతున్నారో అర్థం కావడం లేదు. జనసేన వస్తే ముందుగా లెక్కలు తీస్తాం. తెలంగాణ సమాజంలోనూ తూర్పుకాపుల సంఖ్య ఎక్కువ. అందుకే సమాజానికి ఎంతో చేస్తున్న తూర్పు కాపులకు ఏదోఒకటి చేయాలని పరితపిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ అన్నారు.

## భాజపా పాలన మరో ఆరు నెలలే..

ఆకట్టుకునేందుకు యత్నిస్తోంది' అని దీదీ తన ప్రచారంలో భాగంగా పేర్కొన్నారు. భాజపా తరఫున సరిహద్దు ప్రాంతాల్లోని ఓటర్లను బీఎస్ఎఫ్ బెదిరింపులకు గురిచేస్తోందంటూ ఇటీవల తాను చేసిన ఆరోపణలపై స్పందించారు. 'బీఎస్ఎఫ్ అధికారులందరిపై నేను ఆరోపణలు చేయడం లేదు. కానీ, బీఎస్ఎఫ్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఎందుకంటే రేపు భాజపా అధికారంలో ఉండకపోవచ్చు' అని పేర్కొన్నారు. అయితే.. మమతా బెనర్జీ ఆరోపణలను బీఎస్ఎఫ్ ఇప్పటికే కొట్టిపారేసింది. ఇదిలా ఉండగా.. పశ్చిమ బెంగాల్‌లో జులై 8న పంచాయతీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. మరోవైపు.. గత లోక్‌సభ ఎన్నికలు 2019 ఏప్రిల్- మేలో జరిగాయి. భాజపా వరుసగా రెండోసారి అధికారంలోకి రాగా.. ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా రెండోసారి మే 30న ప్రమాణ స్వీకారం చేశారు.

## తెలంగాణలో పార్టీ కోసం ఎవరెవరు ఏం చేశారో నాకు తెలుసు

సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించినట్లు చెప్పారు. పార్టీ సీనియర్ నేతలు రాష్ట్ర నాయకులకు కొన్ని సూచనలు చేశారని అన్నారు. కర్ణాటకలో అవలంభించిన వ్యూహాల్లో కొన్నింటిని ఇక్కడ కూడా అమలు చేస్తామన్నారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి విజయం సాధించాలని అధిష్ఠానం సూచించినట్లు చెప్పారు. ఏవైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే.. వీలైనంత త్వరగా సరిచేసుకుంటామని తెలిపారు. భారాసతో ఎలాంటి పొత్తులు ఉండబోవని కాంగ్రెస్ అగ్రనేతలు స్పష్టంగా చెప్పినట్లు మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్, భారాస ఒకటేనని కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు. జాతీయస్థాయిలోనూ ప్రతిపక్షపార్టీలతో భారాసను భాగస్వామ్యం చెయ్యబోమని అధిష్ఠానం స్పష్టం చేసిందన్నారు. 'కుటుంబ పాలన కావాలంటే కేసీఆర్‌కు ఓటు వేయండి.. ప్రజల పాలన కావాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి' అనే నినాదంతో ఎన్నికలకు వెళ్తున్నామన్నారు. ఈ సమావేశంలో అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, షబ్బీర్‌అలీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకళల పరమేశ్వరి అమ్మవారు ఆలయం అభివృద్ధి చేయండి

**- టిటిడి ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని కోరిన ఆలయ కమిటీ**



నెల్లూరు రూరల్( విజయభాను న్యూస్) నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు రూరల్ ఇంఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనలు మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ని కలిసి నెల్లూరు గ్రామ దేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం తరుపున అర్చకుల ఆశీర్వాదం తో గౌరవంగా శాలువా పూలమాలలు తో చిరు సత్కారం తో కృతజ్ఞతలు తెలియజేసిన ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మెన్ రావు శ్రీనివాసరావు. 11వ శతాబ్దంలో నుండి చరిత్ర కలిగిన శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం కొరకు టి.టి.డి బోర్డ్ శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా షుమారు 2.5 కోట్లు అంచనా వ్యయం తో కూడిన ప్రతిపాదన చేస్తూ ఆర్థిక సహాయ సహకారం అందించాలని టి.టి.డి బోర్డ్ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ని కోరగా వారు సానుకూలంగా స్పందించి పూర్తి సహకారం అందిస్తామని మాట ఇస్తూ టి.టి.డి బోర్డ్ శ్రీ వాణి ట్రస్ట్ కి సిపారసు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మెన్ రావు.శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా ధర్మాదాయ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ జె.శ్రీనివాస్ రావు, దేవాస్థానం కార్య నిర్వణాధికారి బొగ్గల మల్లికార్జున్ రెడ్డి,, ఆలయ ప్రధాన అర్చకులు పులికొలను చంద్ర శేఖర్, కొవ్వాకొల్లు మధుసూధన్,సుతారం సురేష్, కురిచేటి వీరాచారి,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు యాత్రను విజయవంతం చేయాలి



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : వచ్చే నెల ఒక టవ తేదీన జరుగు భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథ (బస్సు) యాత్రను విజయవంతం చేయాలని. భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు అన్నారు మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టో పై రూపొందించిన భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథ (బస్సు) యాత్రను భీమిలి నియోజకవర్గంలో వచ్చే నెల నిర్వహించుట కొరకు నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ రూప కల్పన చేశారు.

ఈ కార్యక్రమంలో..

నియోజకవర్గ పరిశీలకులు కొట్ని బాలాజీ విశాఖ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ పాసర్ల ప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు ఏడవ వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మొల్లి లక్ష్మణరావు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనంద్ బాబు విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్ రావు సరగడ అప్పారావు విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మీసాల సత్య నారాయణ వానరాసి అప్పలరాజు ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు బొద్దాపు శ్రీనివాస జీవీఎంసీ ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు నాలుగవ వార్డ్ అధ్యక్షులు పాసి నర్సింగరావు 8వ వార్డు అధ్యక్షులు చెట్టుపిల్లి గోపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి నియోజకవర్గ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు యరబాల అనిల్ ప్రసాద్ దేవుళ్ళు చిలక నర్సింగరావు కానూరు అచ్యుత్ రావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళాశాల వద్ద విద్యార్థులు ఆందోళన



గాజువాక(విజయభాను న్యూస్) : పాత గాజువాక ఏవీకే కళాశాల వద్ద విద్యార్థులు మంగళవారం ఆందోళనకు దిగారు. ఏవీకే కళాశాలను వేరే విద్యాసంస్థకు విక్రయిస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తు ఏంటి అంటూ కళాశాల వద్ద ఆందో ళనకు దిగారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకోవద్దని వారు కళాశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ ఆందోళనలో కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల పాదయాత్రకు బాసటగా నిలుద్దాం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులకు చట్ట ప్రకారం తక్షణమే పునరావాసం, పరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జూన్ 20 నుండి జూల్కై 4 వరకు పోలవరం పోరుకేక పేరుతో మహాపాదయాత్ర జరుగుతుంది. సుమారు 400 కిలీమీటర్లు ఈ యాత్ర సాగుతుంది. ఈ పాదయాత్ర జయప్రదానికై సంఫీుభావంగా మంగళవారం షాపు యజమానుల వద్ద నిధి వసూళ్ళు చేయడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూరుతుంది. ఈ ప్రాజెక్టు మన రాష్ట్రానికే తలమానికం. ఈ ప్రాజెక్టు కోసం సర్వసం త్యాగం చేసిన వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం అన్యాయం. అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏలూరు జిల్లాల పరిధిలో 8 మండలాల్లో 222 పంచాయితీలు, 373 గ్రామాలు వర్షాకాలంలో నీట మునిగి పోతున్నాయి. గిరిజనులు, గిరిజనేతరుల లక్షల కుటుంబాలు సర్వం నాశనమైతే సహాయం చేయకపోవడం దుర్మార్గం .కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని, నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రాము, సిపిఎం సీనియర్ నాయకులు కర్రీ. అప్పారావు, కృష్ణ, కే.సోమనాయుడు తదితరలు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎగువపేట మత్స్యకార వీధిలో స్మిత్ స్ట్రీట్ సచివాలయం పరిధిలో ఇంటింటికి తిరిగి జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రవేశపెట్టిన వాటి గురించి అడిగి తెలుసుకుని లబ్ధిదారులు సమస్యల పై సర్వే నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 3వ వార్డు వై సి పీ అధ్య క్షులు అల్లిపిల్లి నర్సింగరావు, శ్రీ నూకాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, సచివాలయం అడ్మిన్ బీ.పీ .నాయుడు, వీఆర్వో రత్న కుమారి, ప్రజ్వల, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల పాదయాత్రకు సంఘీభావంగా సిఐటియు సంఘీభావం

భీమునిపట్నం: విజయభాను న్యూస్ ఈనెల 20 నుంచి జూలై 4 వరకు 400 కిలోమీటర్లు వందలాదిమంది తో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలవరం నిర్వాసితుల పోరి కేక మహా పాదయాత్రకు సంఘీభావం గా భీమిలి సిఐటియు పార్టీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు వైఎస్ఆర్ విగ్రహం వద్ద మద్దతుగా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు భీమిలి మండల కన్వీనర్ రవ్వ నర్సింగరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వెంటనే పూర్తి చేయాలనీ, పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం పునరావాసం కల్పించాలనీ, పోలవరం నిర్వాసితులకు కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలనీ, నిర్వాసితులు కాలనీలో ఉపాది హామి పనులు ప్రారంభించాలనీ తదితర డిమాండ్లతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర జరుగుతుందనీ ఈ పాదయాత్రకు ప్రజలు మద్దతు తెలియజేయాలని సిపిఎం పార్టీ కోరుతుందనీ అన్నారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో సిఐటియు భీమిలి జోన్ ఉపాధ్యక్షులు ఎస్.అప్పలనాయుడు, కమిటీ సభ్యులు నేలతి రాము, రాజు, పోతురాజు, బమ్మిడి రమణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీ లో చికిత్స పొందుతున్న సెంబికన్నయ్యను పరామర్శించిన రేగబోయిన స్వామి



అనంతగిరి విజయభాను న్యూస్ : అరకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు సర్పంచ్ తండ్రి కి పాము కాటువలన లుంగపర్తి పీహెచ్‌సీ లో చికిత్స పొందుతున్న సెంబికన్నయ్యను పరామర్శించిన రేగబోయిన స్వామి వివరాలు ఇలాఉన్నాయి వాలాసి సర్పంచ్ సెంబి సన్యాసిరావు తండ్రిలి సెంబి కన్నయ్య పాము కాటు గురైన కారణంగా లుంగుపర్తి. పిహెచ్‌సి కి వెళ్లి పరామర్శించిన మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు లింగబోయిన స్వామిలి మరియు మార్కెట్ డైరెక్టర్ కొర్ర సూర్య నారాయణ జేసీయస్ మండల కన్వీనర్ నవీన్‌మాజీ జడ్పీటీసీ లిదూరు గంగన్న దొర లుంగుపర్తి సర్పంచ్ జన్ని సన్యాసిరావు, గుమ్మా కన్వీనర్ గంగరాజు, పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో వెంపాడకు చోటు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : ప్రతిష్ఠాత్మక ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో విశాఖ జిల్లా తగరపువలసకి చెందిన వెంపాడ శ్రీనివాస రెడ్డికి స్థానం లభించింది. గత కొన్ని సంవత్సరాలుగా వెంపాడ శ్రీనివాస రెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకి గాను ఆయనకు ఈ గుర్తింపు లభించింది. రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో జరిగిన కార్యక్రమంలో ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చీఫ్ ఎడిటర్స్ జయాష్ భట్, మహిమా జైన్ ల చేతుల మీదుగా దీనికి సంబంధించిన ప్రశంసాపత్రం, మెమోంటాలను వెంపాడ శ్రీనివాసరెడ్డికి అందజేశారు. భారతదేశంలో వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ ప్రదర్శించిన వ్యక్తులతో పాటు తనకు కూడా ఈ ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం కలిపించడం పట్ల వెంపాడ శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తన సేవలకు గుర్తింపుగా వచ్చిన ఈ అవార్డ్ తో బాధ్యత మరింత పెరిగిందని, తన కుటుంబ సభ్యులు, స్నేహితులు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తానని చెప్పారు. ఇక్కడకు వచ్చిన వివిధ రంగాల ప్రముఖులతో పరిచయం ఈ అవార్డ్ కన్నా ఎంతో విలువైనదని అన్నారు. తన సేవలను గుర్తించి ఈ అవార్డ్ కు ఎంపిక చేసిన ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



తాళ్లరేవు మండలం, తాళ్లరేవు లయన్స్ క్లబ్ కి మీటింగ్ నిమిత్తము వస్తూ హైవే రోడ్ మీద మల్లవరం వద్ద యాక్సిడెంట్ అయ్యి పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని చూసి దగ్గరుండి వాహనం రప్పించి, హాస్పిటల్ కి పంపించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని తాళ్ళరేవు సిహెచ్‌సిలకు ఫోన్ చేసి చెప్పిన ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ పొన్నాడ వెంకట సతీష్ కుమార్



మాజీ మంత్రి. విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మంగళవారం విశాఖ ఉత్తర నియోజక వర్గం 25వ వార్డు సీతంపేట లో శ్రీ దుర్గాదేవి అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి చిక్కాల విజయ బాబు, విశాఖ పార్ల మెంటరీ పార్టీ తెలుగు యువత కార్యదర్శి ధనాజీ గౌడ్, నమ్మి రవికుమార్, విశాఖ పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొయిలాడ వెంకటేష్, గొంప ధర్మారావు,ఐటిడిపి శ్రీనివాసరావు, వార్డు నాయకులు కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చిన జగన్

## - మాజీ మంత్రి గంట



గాజువాక (విజయభాను న్యూస్) : ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేయని ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసాడని తెదేపా నేత మాజీమంత్రి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. మంగళవారం గాజువాక నిర్వహించిన భవిష్యత్ గ్యారెంటీ-ప్రజా చైతన్య యాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జగని కిచ్చిన ఒక్క చాన్స్ అయిపోయిందని లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెస్తూ రాష్ట్రా రుణాంధ్రప్రదేశ్ మార్చారన్నారు. నాలుగేళ్లు దాడులు, కబ్జాలు, దాష్టీకాలతో రాష్ట్రం అతులాకుతలం అయ్యిందన్నారు. దీంతో ప్రజలు గడచిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టంగట్టారన్నారు. రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. టిడిపి మెనిఫెస్టోతో వైసీపిలో వణుకు ప్రారంభమయ్యిందన్నారు. తెలుగుదేశం పార్టీ మెనిఫెస్టో రాష్ట్ర ప్రజల గుండె చప్పుడన్నారు. నాలుగున్నరేళ్లలో కనీసం రోడ్డులు నిర్మించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. నాలుగేళ్ల పాటు రాష్ట్రంలో పేదలు, దళితులపై దాడులు జరిగాయన్నారు. ఇసుక దందా, మద్యం దందాలతో ప్రజలఆస్తులను కొల్లగొడ్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను యువత ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఖ్యాతిని పెంచిన ఉక్కు కర్మాగారాన్ని ప్రవేటీకరించే ప్రశ్నించే నాధుడే అధికార పార్టీలో లేకుండా పోయడన్నారు. గంగవరం పోర్ట్ కార్మికులు హక్కుల కోసం పోరాడతున్నా పట్టించుకోవడం లేదన్నారు. గంగవరం పోర్ట్ను శతశాతం ప్రవేటీకరించి నిర్వాసిత, మత్స్యకారుల శ్రమను తాకట్టు పెట్టారన్నారు. బస్సుయాత్రకు ముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈయాత్ర పాతగాజువాక జంక్షన్ నుంచి ప్రారంభమై స్టీలుప్లాంట్, అగనంపూడి, టోల్ గేట్, ఆటోనగర్, షీలానగర్, గంగవరం పోర్ట్, పెదగంట్యాడ ప్రాంతాల గుండా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, కార్పొరేటర్లు బోండా జగన్, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, గాజువాక తెదేపా ఇంచార్జ్ ప్రసాదుల శ్రీను, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో టీడీపీ బైక్ ర్యాలీ



గాజువాక (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్ర అనకాపల్లి జిల్లా నుంచి మంగళవారం విశాఖపట్నం జిల్లాకు చేరుకుంది. ముందుగా గాజువాక నియోజకవర్గానికి చేరుకున్న బస్సు యాత్రకు టీడీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాజువాక టీడీపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో టీడీపీ నేతలు, కార్య కర్తలు యాత్రలో పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## శుభారంభం

దేశానికి పీడగా తయారైన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే ఏకైక లక్ష్యంతో బీహార్ రాజధాని పాట్నాలో శుక్రవారం జరిగిన ప్రతిపక్ష పార్టీల భేటీ ముందడుగు. విభిన్న సిద్ధాంతాలు, వైఖరులు కలిగిన పదిహేను జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఒకే వేదిక మీదికి రావడం ఒక విజయంకాగా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో నిరంకుశ బిజెపిని ఓడించేందుకు ఐక్యంగా పని చేయాలన్న ఏకాభిప్రాయానికి రావడం అతి పెద్ద విజయం. బిజెపి ఓటమే లక్ష్యంగా సమావేశమైన విపక్షాల విస్తృత సమావేశం ఫలప్రదం కావడం బిజెపి పాలనలో వేళ్లూనుకుంటున్న ఫాసిస్టు తరహా రాజకీయాలపై ప్రతి ఘటనకు శుభారంభం. కొనసాగింపుగా వచ్చే నెలలోనే హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లాలో విపక్షాల రెండవ భేటీ ఉంటుందని ప్రకటించడమే కాకుండా తమ ఉమ్మడి లక్ష్య సాధన కోసం ఉమ్మడి ఎజెండా ఖరారు చేస్తామని, రాష్ట్రాలవారీగా ప్రత్యేక ప్రణాళికల రూపకల్పనకు నిర్దిష్ట నిర్ణయాలు చేస్తామని పాట్నా సమావేశానంతరం విపక్ష నేతల వక్కాణింపు ఆహ్వానించదగినది. ఈ పరిణామంతో ప్రజా స్వామ్య, లౌకిక, రాజ్యాంగ ప్రేమికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. భిన్న ధృవాలుగా వ్యవహరించే పార్టీలు తమ వైఖరులను పక్కనపెట్టి తక్షణ కర్తవ్యంగా బిజెపిని ఓడించేందుకు కలిసికట్టుగా ముందుకు రావడానికి బిజెపియే కారణం. ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకొచ్చింది మొదలు తొమ్మిదేళ్లలో ఆర్‌ఎస్‌ఎస్ మార్గదర్శకత్వంలో ఫాసిస్టు హిందూత్వ దేశంగా మార్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది. భారత లౌకిక, ప్రజాస్వామ్య నిర్మాణాన్ని నాశనం చేస్తోంది. సమాఖ్య సూత్రాలు, లౌకికవాదం, ప్రజాస్వామ్యం వంటి రాజ్యాంగ స్తంభాలపై దాడి తీవ్రతరం చేసింది. మరోవైపు దేశాన్ని కార్పొరేట్లపరం చేసేందుకు ఏ చర్యకైనా వెనుకాడట్లేదు. అంతేకాదు, విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పర్చేందుకు సిబిఐ, ఇడి, ఐటి వంటి సంస్థలను ప్రయో గిస్తోంది. గవర్నర్లను ఏజెంట్లుగా చేసుకొని ఎన్నికైన ప్రభుత్వాలను ఇబ్బందులు పెడుతోంది. దాంతో బిజెపిని వ్యతిరేకించే పార్టీలతో పాటు గతంలో ఆ పార్టీకి మద్దతిచ్చిన పార్టీలూ తమ కుర్చీ కిందికి ఎప్పుడు నీళ్లొస్తాయోనని భయపడి క్రమేణ బిజెపికి దూరం జరుగుతున్నాయి. బిజెపిని ఓడించకపోతే తమకు మనుగడ లేదన్న నిర్ణయానికొచ్చాయి. ఆ ఫలితమే విపక్షాల ఐక్యతకు నాందీవాచకమైంది. వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించాలన్న లక్ష్యం ముందు తమలో ఉన్న విభేదాలు, ధోరణులు అడ్డుకాబోవని స్పష్టీకరిస్తున్నాయి. ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కాంగ్రెస్, ఆప్ మధ్య ఉన్న విభేదాలు తొలగించుకునేందుకు ప్రయత్నిస్తామని రాహుల్‌గాంధీ చెప్పినా, కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తామని మమతా బెనర్జీ అన్నా, కాంగ్రెస్ తమకు శత్రువు కాదని అఖిలేష్ యాదవ్ ఉద్ఘాటించినా, తమకు జాతి సమగ్రతే ముఖ్యమని ఉద్ధవ్ ఉటంకించినా, బిజెపిని ప్రతిఘటించాలన్న లక్ష్యం ప్రస్ఫుటిస్తుంది. కాగా బిజెడి, వైసిపి, టిడిపి ఇంకా కళ్లు తెరవట్లేదు. కాంగ్రెస్, బిజెపిని ఒకే గాటన కట్టిన బిఆర్‌ఎస్ వైఖరి గందరగోళంగా ఉంది. బిఎస్‌పి ధోరణి షరా మామూలే. రాష్ట్రాల పరిస్థితులకనుగుణంగా బిజెపిని ఓడించే ప్రణాళికలు ఉండాలన్న సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సూచన ఆచరించదగిన మేలిమి మార్గం. రాష్ట్రాల్లో బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా నివారించడం ప్రధానం. జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లి పోరు పిల్లి పోరు పిట్ట తీర్చిన చందాన బిజెపి లాభపడుతుంది. గత ఎన్నికల్లో 37.36 శాతం ఓట్లు తెచ్చుకున్న బిజెపి 303 సీట్లతో అధికారంలోకి రాగలిగింది. వాస్తవానికి దేశ వ్యాప్తంగా బిజెపిని 60 శాతంపైన ఓటర్లు తిరస్కరించారు. ఈ పరిస్థితి ప్రతిపక్షాల అనైక్యత వల్లనే ఎదురైంది. ఇటువంటి స్థితి పునరావృతం కాకుండా ఉండాలంటే బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా చూసుకోవడం ప్రతిపక్షాల సమిష్టి బాధ్యతగా ఉండాలి. రాబోయే సమావేశాల్లో విపక్షాల ఉమ్మడి కార్యాచరణ, ఎజెండా ఆ దిశలో ఉండాలన్న ఆకాంక్ష లౌకిక, ప్రజాస్వామ్య వాదుల్లో ప్రబలంగా వ్యక్తమవుతోంది. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకోవాలి.

# కె.ఎస్.జగన్నాధ రావు కు ప్రతిష్టాత్మక డాక్టరేట్ ప్రదానం



గాజువాక (విజయభాను న్యూస్): ఆంధ్ర విశ్వ విద్యాలయం మెరైన్ ఇంజనీరింగ్ విభాగం నుండి వీల్డ్ జాయింట్స్ పై పరిశోధన చేసినందుకుగాను కె.ఎస్. జగన్నాధ రావుకు ప్రతిష్టాత్మకమైన పిహెచ్. డి. పట్టాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రధానం చేసింది. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి డాక్టర్ కె.ఎస్. జగన్నాధ రావుకు డాక్టరేట్ ధ్రువీకరణ పత్రాన్ని అందించి , ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ పరిశోధన వల్ల మెరైన్ ఇంజనీరింగ్ విభాగం ప్రఖ్యాతి మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పరిశోధనకు పర్యవేక్షకుడిగా ఆచార్య ఇంజేటి నిరంజన్ కుమార్ వ్యవహరించారు. మెరైన్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రముఖులైన ఆచార్య నిరంజన్ కుమార్, డాక్టర్ బి.హెచ్.నగేష్ ల పర్యవేక్షణలో ఈ పరిశోధన ను డాక్టర్ జగన్నాథరావు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ విజయన్ని పురస్కరించుకొని వీరందరినీ మెరైన్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు,నౌకాదళ అధికారులు, మేధావులు తదితరులు ప్రశంసలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్నాథరావును జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. జగన్నాధ రావు పరిశోధన మరింత మంది పరిశోధక విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కానున్నదని ఆమె అన్నారు. ప్రస్తుతం డాక్టర్ జగన్నాథరావు సింగపూర్ లో పనిచేస్తున్నారు. తనకు పిహెచ్. డి లభించడం పట్ల ఆయన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమయం కవి

## గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గృహంలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన

శ్రీ స్వామి అప్పాజి భగవాన్

# జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీదారుల సంతృప్తి ప్రధానం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది
- సేవల అర్జీలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులకు సూచన



కాకినాడ (విజయభాను న్యూస్) : జగనన్నకు చెబుదాం (జేకేసీ) కార్యక్రమం కింద వచ్చే అర్జీల పరిష్కారంలో అర్జీదారుల సంతృప్తి అత్యంత ప్రధానమని.. ముఖ్యంగా సేవలపై వచ్చే అర్జీలపై జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వ్యవసాయ, పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ), ప్రత్యేక కమిషనర్ (రైతు భరోసా కేంద్రాలు) గోపాలకృష్ణ ద్వివేది అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది.. కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, గ్రామీణ నీటి సరఫరా తదితర విభాగాలకు సంబంధించి వస్తున్న అర్జీలు, వాటి పరిష్కారంపై ఆయా విభాగాల జిల్లాస్థాయి అధికారులతో చర్చించారు. ఇప్పటివరకు 3,082 జేకేసీ అర్జీలు రాగా.. ఈ అర్జీలను నిర్దేశ గడువులోగా పరిష్కరిస్తూ కార్యక్రమం అమల్లో కాకినాడ జిల్లా ముందు వరుసలో ఉందని.. ఇదే పనితీరు కనబరుస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర సేవలకు సంబంధించి వచ్చే అర్జీలపై డివిజన్, జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించి అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేసేలా పరిష్కరించేలా చూడాలన్నారు. ఆయా అర్జీల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని గోపాలకృష్ణ ద్వివేది సూచించారు. కొందరు అర్జీదారులతో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, కలెక్టర్ డా. కృతికా శుక్లా నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలుచేసేందుకు అధికారులు కృషిచేయాలని సూచించారు. జులై 1వ తేదీ నుంచి సచివాలయాల వారీగా క్యాంపులు నిర్వహించి అక్కడికక్కడే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా కార్యక్రమంలో సీసీఆర్‌సీ కార్డులు, జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ వంటి 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించాల్సి ఉంటుందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది వివరించారు. సమావేశంలో కాకినాడ ఆర్‌డీవో ఎన్‌వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, కుడా వీసీ కె.సుబ్బారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, డీపీవో ఆర్.విక్టర్, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాంగం

మాసం : ఆషాడం; తిథి : దశమి రా.10.53; చిత్ర ము.12.29; వ.సా.6.15ల 7.54.

బుధవారం 28-06-2023

a **మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

b **వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయునపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది.

c **మిధునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

d **కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

e **సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

f **కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

g **తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

h **వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

i **ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.


j **మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

k **కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగుతున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూలమవుతాయి.

L **మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# భక్తి వాఙ్మయంలో భజగోవిందం

సంకీర్తన



క్షణక్షణం మానవ జాతి యావత్తు అశాంతితో కొట్టుమిట్టాడుతోంది. స్వార్థము, మోహము, తృష్ణ, డంభములతో నడిచే మానవ జాతికి సత్సాంగత్యము, భగవద్భక్తి మొదలైన ఆర్షధర్మములే ప్రశాంతిని చేకూర్చగలవు. శంకర భగవత్పాదులు అందించిన భజగోవింద స్తుతి భక్తివాఙ్మయములో అద్వితీయ మైనది. ధార్మిక ప్రబోధము, విష్ణుభక్తి ప్రేరకముఅగు ఈ స్తుతికిగల భక్తిప్రచారము అనన్యసామాన్యము. దీనికి మోహముద్గరమని నామాంతరము కలదు. ఈ స్తుతి పండితులనుండి పామరుల వరకూ జీవన సత్యాన్ని బోధిస్తుంది. దీనిని పఠించుటవలన, అందలి సారాన్ని కొంతలోకొంతైనా ఆచరించిన జన్మ ధన్యత నొందగలదు. ఈ స్తుతి ఛందములోను, పద్య శిల్పము లోను, భావగౌరవములోను పదముల పొందికలోను అత్యంత రమణీయమైనది. శంకర భగవత్పాదులు అపర శంకరావతారం కారణజన్ములు. 32 సంవత్సరములే జీవించినా శంకరులు ఆనాటి సాంఘీక, సామాజిక, ఆధ్యాత్మిక స్థితిగతులను సమూలాగ్రంగా సమీక్షించి, భారత జాతిని ఒక్క త్రాటిపై తెచ్చిన ఘనత వీరికే చెందుతుంది. హిందూ మతస్థులందరికీ, అన్ని శాఖలవారికి అనువుగా స్తోత్రరాజాలను రచించిన ఘనత ప్రప్రథమంగా శంకరులకే చెందుతుంది. మూడు పర్యాయములు భారతదేశ సంపూర్ణ యాత్రచేసి అద్వైత తత్వాన్ని ప్రతిపాదించిన మహనీయులు శంకర భగవత్పాదులు. నాలుగు చెరగులా నాలుగు శంకరాచార్య పీఠాలను స్థాపించి ఆధ్యాత్మిక ప్రతిపత్తి కల్పించిన పరివ్రాజకుడు శ్రీ శంకర భగవత్పాదులు. ఒక విధంగా భారతీయ జీవన విధానాన్ని దిశానిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ శంకర భగవత్పాదులు. అసలు భజగోవింద స్తుతి రచించటానికి ఒక వృద్ధుడు కారణభూతుడు. వ్యాకరణ పాఠాన్ని వల్లెవేయటంవలన ప్రయోజనం లేదని గోవిందుని భజించుటయే ముఖ్యమని, అదే మానవ జన్మకు తరుణోపాయమని భజగోవింద స్తుతిని అందించారు శంకర భగవత్పాదులు. మొదటి శ్లోకంలో భజగోవింద మూడుసార్లు అనటంలో పునరుక్తి దోషములేదనుట భాషాకోవిదుల అభిప్రాయం. విషయము అర్థమైన రీతిలో నివేదిం చటంలో ఔచిత్యమున్నది. మొదటిసారి దీక్షాగురువులు గోవింద పాదులవారిని స్మరించటం, రెండవసారి శ్రీమన్నారాయణు ని మూడవసారి తత్వభూతమైన స్వరూపాన్ని స్మరించారని వ్యాఖ్యానకారుల అభిప్రాయం. ఇక శ్లోకాల విషయానికి వస్తే అత్యాశలేని జీవితం. ఉన్నదానిలో సంతృప్తి చెందటం (మూఢ జహిహిధనాగమతృష్ణా), మోహాన్ని వదలి మానవీయంగా బ్రతుకుట నేర్చుకోవాలి (నారిస్త్యన భరనాభిదేశం), స్వజనులు వ్యవహరించేరీతి. మరణ సమయంలో భార్యాపిల్లలు భీతి చెందుట (యావత్పదనో నిరసతిదేహీ) వివరిస్తారు. అలాగే యదార్థతత్వాన్ని చింతన చేయాలి (కాతేకాన్తాకస్తే పుత్రః), నిస్సంగత్వం, నిర్మోహత్వం, నిశ్చలతత్వం, జీవనముక్తి హేతువు (సత్సంగత్వే నిస్సంగత్వం)గా స్వీకరిస్తూ ధనవన గర్వాన్ని వీడి శాశ్వతతత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలి. (మాకురువన గర్వ) సజ్జన సాంగత్యంతోనే జన్మతరిస్తుంది (కాతేకాన్తానగత చింతా), బహుకృత వేషాలతో జీవిత వలయంలో చిక్కుకొని సత్యదర్శనాన్ని పొందటంలేదు. (జటిలో ముండిలుంచితకేశః) అంతేగాదు జ్ఞానవిహీనునికి గంగాసాగర గమనం ముక్తినందించదని (కురుతే గంగాసాగర గమనం) సర్వసంగ పరిత్యాగికి సుఖానుభూతి సులభతరమని (యోగరతోవా భోగరతోవా), నేనెవరినని ప్రశ్నించుకుంటే సంసార స్వప్నతుల్యమని (కస్త్వంకో అహంకుత ఆయాతః) బోధపడుతుంది. సమచిత్తుడవైతేనే పరమాత్మను పొందగలవు. (త్వయిమయిచ అన్యత్రైకోవిష్ణుః), సమత్వభావన అలవరచుకుంటే (శత్రేమిత్రౌపుత్రౌ బంన్ధ్), సో అహం తత్వాన్ని గ్రహించగలవు. (కామక్రోధంలోభం మోహం). అలాగే ధనార్జనవల్ల శుఖము కలుగదు (అర్థమనర్థం భారయ నిత్యం). చివరగా ప్రాణాయామం, జపతపాదుల వలన సత్యతత్వం బోధపడుతుంది.

(ప్రాణాయామం ప్రత్యాహారం). గురువు నాశ్రయించిన వానికి పరమాత్మ దర్శనం సులభతరవౌతుంది. ఎటొచ్చి వాటిని ఆచరణాత్మకం చేసినపుడే వ్యక్తి సంస్కారవంతుడు కాగలడు. ఇటువంటి జీవన సత్యగుళికలని మనిషి పుట్టుకనుండి మరణం వరకు అన్ని ఇతివృత్తాలని తత్వవిచారంగా 32 ఏళ్ళ వయస్సులో రచించటం శంకర భగవద్పాదులు, అవతార పురుషులని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈ శ్లోకాలను పఠించాలి, అందలి మూలార్థాన్ని స్వీకరించి మానవ జన్మను సార్థకత చేసుకోవాలి. శంకరాచార్య రచించిన కనకధారా స్తవము, సౌందర్య లహరి ఇత్యాది రచనలు దైనందినంగా దీక్షాతత్పరులుగా పఠిస్తే సర్వకార్యసిద్ధి లభించుటయే గాక, మానసిక ప్రశాంతత సిద్ధించగలదు.

# కరెంటు ఛార్జీలు పెంపు పై సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో 30న నిరసన ప్రదర్శన



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : కరెంటు చార్జీలు పై వామపక్ష పార్టీలు సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో 30వ తేదీ నాడు నిరసన ప్రదర్శన జరుగుతుందని! దీంట్లో కరెంటు చార్జీల బాధితులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో లో సిపిఎం పార్టీ నుండి ఆర్ ఎస్ ఎన్ మూర్తి రవ్వ నర్సింగరావు ఎస్ అప్పల నాయుడు భాగం లక్ష్మి సిపిఐ పార్టీ నుండి అల్లు బాబురావు కానూరు రాంబాబు మోర అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ప్రోగ్రాం పై అవగాహన



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం గోర్లివాని పాలెం మరియు కలపాక మరియు రావడ సచివాలయం లో జగన్ అన్న సురక్ష కార్యక్రమం పై సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్స్ గృహ సారధులు తో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరియు పరవాడ,సబ్బవరం మండల జగన్ అన్న సురక్ష ఇంఛార్జి కోటాన రాము పాల్గొని దిశ నిర్ధేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పరవాడ మండలం జే సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, మండల పార్టీ అధ్యక్షులు కొన రామారావు, స్థానిక నాయకులు సర్పంచ్, గోర్లి అమ్ములు గోపి ఎంపీటీసీ గోర్లి వరలక్ష్మి ఏరుకునాయుడు, కలపాక సర్పంచ్ బోండా కనకారావు వైస్ ఎంపీపీ బందం నాగేశ్వరరావు సర్పంచ్ మాటురి సన్యాసి నాయుడు, ఎక్స్ ఎంపీటీసీ రాజు తదితరాలు పాల్గొన్నారు.

# రూ.3 లక్షల రూపాయలు నిధులతో మంచి నీటి బోర్‌ను ప్రారంభించిన

## టోకురు సర్పంచ్ కిల్లో మోస్య అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండలం టోకురు పంచాయతీ దొరగుడ గ్రామంలో జిల్లా పరిషత్ 15 వ ఆర్థిక సంఘం, 3 లక్షల రూపాయలు నిధులతో దొరగుడ గ్రామంలో మంచినీటి మోటార్ బోర్ నిర్మించి నీటి సరాఫరా కోసం బోర్ ను ప్రారంభిస్తున్న టోకురు సర్పంచ్ కిల్లో మోస్య అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు వివరాలు ఇలా ఉన్నాయి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులు జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర సహకారంతో జడ్పిటిసి నిధులతో దొరగుడ గ్రామంలో తీవ్ర మంచి నీటి ఎద్దడి ఉండడంతో జిల్లా పరిషత్ నిధులు 3 లక్షల రూపాయిలు కేటాయించి మంచినీటి సమస్య పరిష్కారం చేయడం జరిగింది, అని అన్నారు ఈ స్కీము వలన గ్రామ ప్రజలందరు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో.మోస్య,మాజి సర్పంచ్ సార దొన్ను,సిపిఎం నాయకులు గెమ్మెల దేవన్న,గెమ్మెల మల్లన్న,నీలన్న,భీమరాజు,గెమ్మెల లక్ష్మి, తామల ఫారమ్మ ప్రజలు పాల్గొన్నారు,

# ప్రభుత్వ భూమి (రస్తా) లో అక్రమాలను తొలగించండి

## ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన మాజీ ఎంపీటీసీ డెక్క



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం పి బోనంగి పంచాయతీ పరిధిలో గల సర్వే నెంబర్ 492లో గల 0-47 సెంట్లు ప్రభుత్వ రస్తా భూములో నిర్మించి ఉన్న అక్రమాలను తొలగించాలని కోరుతూ మంగళవారం ఆర్డీవో కి స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యులు డెక్క శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ డెక్క మాట్లాడుతూ సర్వే నంబర్ 492లో సుమారు 47 సెంట్లు ప్రభుత్వ రాస్తా భూమి ఉందని దానికి హద్దులు చూపించాలని ఇటీవలే స్పందనలో ఫిర్యాదు చేశారు.. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించి హద్దులు చూపించారు.. కానీ సర్వే నంబర్ 492 లో ఉన్న అక్రమాలను మాత్రం తొలగించలేదు.. దీనిపై ఆర్డీవో స్పందించి అక్రమనకు గురైన 47 సెంట్లు ప్రభుత్వ రాస్తా భూమిని కాపాడాలని డెక్క శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పి కనకారావు, ఆర్ ఐ శ్రీలేఖ, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణ కోర్సులో ఉచిత శిక్షణ

శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : వృద్ధుల సంరక్షణ కోర్సులో 45రోజుల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు బొల్లినేని మెడిస్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్కీమెహెచ్.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులై, 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు కలిగినవారు కోర్సులో చేరేందుకు అర్హులని చెప్పారు. ఇంటర్ బైపీసీ గ్రూప్‌లో ఉత్తీర్ణులైనవారికి పారా మెడికల్, బీపీటీ, నర్సింగ్, ఎంఎల్‌టీ కోర్సుల్లో, ఇతరులకు డిప్లొమా పారా మెడికల్ కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు.

# సురక్ష కార్యక్రమంలో ప్రతీ కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలి

## భీంపోలు, గుమ్మకోట సచివాలయ సిబ్బందికి సూచించిన ఎంపీపీ శెట్టి నీలవేణి



అనంతగిరి, విజయభాను న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న లిసురక్షలి కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని సచివాలయ సిబ్బందికి అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి సూచించారు. మండలంలోని భీంపోలు, గుమ్మకోట సచివాలయ పరిధిలో అక్కడ సిబ్బంది వాలంటీర్లతో ప్రత్యేకంగా మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గడపకు వెళ్లి వారి అవసరాలు తెలుసుకొని తద్వారా సత్వర పరిష్కారం చూపించే దిశగా సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ లివైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న నేపథ్యంలో దాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తీసుకొని ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులతో పాటు గృహసారదులను తప్పనిసరిగా భాగస్వాములుగా చేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అన్ని సేవలు అందరికీ అందేలా చూడాలని ప్రభుత్వ ధ్యేయాన్ని 100% సద్వినియోగం చేసుకునే దిశగా సచివాలయ సిబ్బంది సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏవివి కుమార్ గుమ్మకోట సర్పంచ్ లిపాగి అప్పారావు పంచాయతీ కార్యదర్శి రాంబాబు వార్డు సభ్యులు కృష్ణ వైఎస్ఆర్సిపి నాయ కులు నాగరాజు, ఈశ్వరరావు హరికృష్ణ లతోపాటు సచివాల సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఖాతాదారుల నగదుకు పూర్తి రక్షణ

## - ఫోన్ పే, గూగుల్ పే సేవలు ప్రారంభం - టౌన్ బ్యాంక్ చైర్మన్ రవీంద్ర



కాకినాడ (విజయభాను న్యూస్) : ఖాతాదారులకు మేలైన సేవలను అందించడమే తమ కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లక్ష్యమని బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర పేర్కొన్నారు. కాకినాడ టౌన్ బ్యాంక్ పలు రంగాల్లో ముందున్నదని బ్యాంక్ 44వ వార్షిక నివేదికను ఖాతా దారుల సర్వసభ్య సమావేశంలో వివరించారు. మంగళవారం కాకినాడ గాంధీ నగర్లో ఉన్న యూనివర్సల్ కమ్యూనిటీ హాల్లో టౌన్ బ్యాంక్ చైర్మన్, పాలకవర్గం సభ్యులు బ్యాంక్ ప్రగతి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్మన్ రవీంద్ర మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి 31 నాటికి 1039.13 కోట్లు బ్యాంక్ డిపాజిట్లు ఉండగా 682.82 కోట్లు రుణాలు గాను, పొదుపు రూపంలో 444.56 కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు. బ్యాంకులో ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 52 వేల 728 మంది సభ్యులు ఉండగా 29.89 కోట్ల వాటా ధనం కలిగి ఉందన్నారు. బ్యాంకుకు మార్చి 31వ తేదీ నాటికి 159.79 కోట్లు సొంత నిధులు ఉన్నట్లు చెప్పారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 12. 39 కోట్లు లాభం వచ్చిందన్నారు. అలాగే ఎన్పిఏ గతేడాది 2.22శాతం ఉండగా ఈ ఏడాది మార్చి 31 నాటికి 1.21 శాతంగా ఉందన్నారు. అలాగే ఈ బ్యాంకు ఆడిట్ విభాగంలో ఏ గ్రేడ్ సాధించిందని తమ బ్యాంకు ఆర్బిఐ నిబంధనలకు అనుగుణంగా టైర్ 3లో నిలిచిందని చెప్పారు. బ్యాంక్ ప్రధాన కార్యాలయం రామారావు పేటలో పాలక సభ్యులు, ఖాతాదారుల సౌకర్యార్థం లాకర్ల ప్లాజా నిర్మాణం కోసం బిల్డింగును సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగా ప్రభుత్వ, ఆర్బిఐ, ఖాతాదారులు సేవల్లోనూ కాకినాడ టౌన్ బ్యాంక్ ముందుందని రవీంద్ర పేర్కొన్నారు. విపత్తుల సమయంలో ఖాతాదారులకు ఇబ్బందులు పడకుండా జాతీయ విపత్తుల మేనేజింగ్ సంస్థ సూచనపై విశాఖలో డేటా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

ఈ సమావేశంలో బ్యాంక్ పాలకవర్గ సభ్యులు తోట సుధీర్, డాక్టర్ నున్న నరసింహారావు, గొల్లపూడి కృష్ణమూర్తి, గారపాటి అచ్యుత కళ్యాణ్ ప్రసాద్, కంటిపూడి వివి సత్యనారాయణ, మదాని హుస్సేన్ మోహిద్దీన్ ఖాన్, డాక్టర్ పానుగంటి శ్రీనివాస ఠాగూర్, సత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, బొల్లిన కృష్ణ స్వరూప్, ఎండి సుధీర్ కుమార్, అయ్యగారి వెంకటేష్, రెడ్డి వీర ప్రసాద్, పేపకాయల కృష్ణ, ఎన్ జనార్ధన్ రెడ్డి, సీఈవో సి సుగుణ రావు తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆన్లైన్ సేవలను చైర్మన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఖాతాదారులు అడిగిన ప్రశ్నలను, సందేహాలను చైర్మన్ చిట్టూరి ఆధ్వర్యంలో నివృత్తి చేశారు.

# ఎస్సీల సంక్షేమం అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం : మాజీ మంత్రి కోండ్రు




రాజాం (విజయభాను న్యూస్) : మంగళగిరి తేదేపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ మాలల ఆత్మీయ సమావేశంకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు విచ్చేశారు,ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కృషి చేసిందన్నారు,వైసీపీ నాలుగేళ్ల పాలనలో ఎస్సీలపై దౌర్జన్యాలు దాడులు అక్రమ కేసులు విపరీతంగా పెరిగాయి,ప్రశ్నించడమే పాపమన్నట్లు దాడులకుతెగబడుతున్నారు,చాలా చోట్ల హత్యలకు పాల్పడుతుండగా, మరికొన్నిచోట్ల ఆత్మహత్యలకు వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారు,ఏకంగా ఎస్సీల పైనే పోలీసులను అడ్డుపెట్టుకుని అధికార పార్టీ నాయకులు అట్రాసిటీ కేసులు పెడుతున్న విచిత్ర పరిస్థితులు రాష్ట్రంలో నెలకొంటున్నాయన్నారు. దళిత డాక్టర్ నుంచి దళిత డ్రైవర్ వరకు అందరూ ప్రభుత్వ దాష్టీకానికి బలైనవారే అన్నారు,ఎస్సీ అధికారి అచ్చెన్న చనిపోతే జగన్ ఎందుకు మాట్లాడరు అని కోండ్రు ప్రశ్నించారు, చట్టపరమైన హక్కులు దళితులకు అందకుండా చేసిన దిక్కుమాలిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు,అందరికీ ముద్దులు పెట్టి, ఒక్క చాన్స్ అని అడిగి,ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారని, ఎస్సీల ఇళ్లలో ఇద్దరు పిల్లలుంటే ఒక్కరికే అమ్మ ఒడి ఇస్తున్నారు,తెలుగుదేశం పార్టీ పేదల ఇళ్లలో, ఎస్సీల ఇళ్లలో ఎంత మంది పిల్లలు ఉన్నా ఉన్నత స్థాయి విద్యను అందించిందన్నారు, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన నందమూరి తారకరామారావు అంబేద్కర్ కు నిజమైన వారసుడని కోండ్రు అన్నారు,ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ గా ఉన్నప్పుడే నాటి కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ కు భారత రత్న ప్రకటించిందన్నారు,దళితుడైన కేఆర్ నారాయణను రాష్ట్రపతిగా గెలిపించింది టీడీపీయేనని గుర్తుచేశారు,7748 మంది దళితులపై దళిత యువకులు ప్రయోజనం పొందిన ఇన్నోవా కార్ల పథకం రద్దు చేశారు,ఎస్సీ, ఎస్టీ చెల్లెమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ. లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదు,15 దళిత నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో దళిత రాజధానిని నీరుగార్చారన్నారు, కోడి కత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్ ను ఏళ్ల తరబడి జైలుపాలు చేశారని మండిపడ్డారు,రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల మంది ఎస్సీలు నిరుద్యోగులుగా,నైపుణ్యాభివృద్ధి లోపంతో బాధపడుతున్నారని అన్నారు,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చాలా మంది దళితులు దినసరి కూలీగా పనిచేస్తున్నారని అన్నారు,. విద్యార్హత ఉన్నప్పటికీ, అనేక మంది ఎస్సీలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి హోటల్ కార్మికులుగా, సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ఎస్సీ ల సాధికారత అంటే వారికి ఉపాధి అవకాశాలు మరియు వారి నివాస ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించడం, కానీ ఈ వైసీపీ ప్రభుత్వం అలాంటి చర్యలేమీ చేపట్టడం లేదని కోండ్రు ఆరోపించారు,జగన్ వచ్చాక ఏకంగా 100 సంక్షేమ పథకాలు రద్దుచేశారని,అందులో 27 పథకాలు దళితులకు చెందినవేనన్నారు,వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతీ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ ప్రజా స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు, ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కనుమరుగైందన్నారు, నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందన్నారు,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని వైసీపి ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ సుబ్రమణ్యం ని హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే సన్మానం చేసి పాలాభిషేకం చేశారన్నారు,టీడిపి పరిపాలనలో ఎప్పుడూ ఎస్సీల పై దాడులు జరగలేదని కోండ్రు అన్నారు,రాష్ట్రం నలుమూలలా ఎక్కడ చూసినా ఎస్సీల పై దాడులు ఆత్మహత్యలు జరగడం విచారకరమని కోండ్రు వైసీపీ ప్రభుత్వంను దుయ్యబట్టారు, దళితుల పట్ల అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసింది కూడా టీడీపీయేనని కోండ్రు గుర్తుచేశారు,జస్టిస్ పున్నయ్య ఇచ్చిన 42 రికమెండేషన్లను తెలుగుదేశం పార్టీ ఆమోదించిదన్నారు, గత తెదేపా హయాంలో అమరావతిలో భారీ అంబేద్కర్ విగ్రహం స్మృతి వనం ఏర్పాటుకు నిర్ణయం చేస్తే,అధికార వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కోండ్రు మండిపడ్డారు,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులేమయ్యాయని కోండ్రు ప్రశ్నించారు,గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దళితులు హాయిగా ఉన్నారని,వారిపై ఎలాంటి దాడులు జరగలేదని అన్నారు,వైసీపీ ప్రభుత్వంలో మాత్రం దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు,అట్రాసిటీ కేసులు దళితులను పీడించే వారిపైన పెట్టాలి కానీ, వైసీపీ మాత్రం ఆ చట్టాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా, దళితులపైనే కేసులు పెడుతోందని కోండ్రు ఆరోపించారు,దేశంలో ఇలాంటి పరిస్థితి మన రాష్ట్రంలో తప్ప ఇంకెక్కడా లేదని ఘాటుగా విమర్శించారు,టీడీపీ దళితులకు అండగా ఉండే ప్రయత్నం చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం చూసి ఓర్వలేక పోతుందన్నారు,

టీడీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఉపయోగపడే చాలా పథకాలు తీసుకువస్తే, వైసీపీ ప్రభుత్వం వాటిని దూరం చేసిందన్నారు,డా.బీ.ఆర్.అంబేద్కర్ పేరు మీద విదేశీ విద్యా దీవెన ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకోడానికి ప్రోత్సహిస్తే, ప్రస్తుత సీఎం జగన్ మోహన్ రెడ్డి దాని పేరు మార్చడమే కాకుండా, విద్యార్థులకు లోన్లు ఇవ్వడం కూడా మానేశారని అన్నారు,దీనివల్ల విదేశాలకు వెళ్లిన విద్యార్థులు అప్పుల పాలవుతున్నారని,అసలు దళితులకు జగన్ ఏం చేశారని విదేశీ విద్యాదీవెనకు ఆయన పేరు పెట్టుకున్నారని కోండ్రు ప్రశ్నించారు, ఇక బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయంబర్స్మెంటు తీసేసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు,ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్స్ పరిస్థితి దారుణంగా ఉందని కోండ్రు ఎద్దేవా చేశారు,ప్రజాస్వామ్యాన్ని గెలిపించుకోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు,మాలల పంతం వైసీపీ అంతం అని కోండ్రు అన్నారు,ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ గెలిపించుకునే బాధ్యత రాష్ట్ర ప్రజలపై ఉందన్నారు,అనంతరం కోండ్రు మురళీమోహన్ కు రాష్ట్ర ఎస్సీ సెల్ స్టీరింగ్ కమిటీ ఇంఛార్జిగా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు నియమించారు,ఈ కార్యక్రమంలో నక్కా ఆనందబాబు, ఎ.మహేష్, కాశీ నవీన్ కుమార్,ఎం.విజయ కుమార్, ఎస్.రాజశేఖర్, దాసరి. ఆంజనేయులు, కె.అప్పారావు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# లివర్ చెడిపోయేందుకు ముఖ్య కారణాలివే..!




మన శరీరంలో లివర్ అత్యంత పెద్దదైన అవయవం. ఇది చేసే పనులు ఎంతో ముఖ్యమైనవి. మనం తిన్న ఆహారాన్ని జీర?ం చేయాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే నేటి తరుణంలో మనం తింటున్న అనేక ఆహార పదార్థాలు, పలు వ్యాధులు, అలవాట్లు లివర్ చెడిపోవడానికి కారణమవుతున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చక్కెర లేదా తీపి అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బ తింటుంది. చక్కెరను అతిగా తింటే అది శరీరానికి ఉపయోగం కాదు సరికదా, అది మొత్తం లివర్‌లోనే పేరుకుపోయి కొవ్వుగా మారుతుంది. దీంతో కొంత కాలానికి లివర్ పనితీరు మందగించి అది చెడిపోతుంది.

2. నేటి తరుణంలో ఆహార పదార్థాలను రుచిగా అందించడానికి వాటిలో మోనోసోడియం గ్లుటమేట్ అనే పదార్థాన్ని ఎక్కువగా కలుపుతున్నారు. దీంతో ఈ పదార్థం ఉన్న ఆహారాన్ని తిన్నప్పుడు అది మన శరీరంలోకి ఎక్కువగా చేరుతోంది. దీని ప్రభావం ఎక్కువగా పడడంతో లివర్ చెడిపోతోంది.

3. విటమిన్ ఎ ఉన్న ఆహారం తీసుకుంటే కంటి సంబంధ సమస్యలు ఉండవని అందరికీ తెలిసిందే. అయితే ఈ విటమిన్ శరీరంలో మోతాదుకు మించినా దాని ప్రభావం లివర్‌పై పడుతుందట. దీంతో లివర్ ఆరోగ్యం నాశనమవుతుందట.

4. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల కూడా కాలేయం త్వరగా చెడి పోతుంది. కూల్ డ్రింక్స్ లో ఉండే పదార్థాలు కాలేయాన్ని పని చేయకుండా చేస్తాయి.

5. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ద్రవాల శాతం అధికంగా పెరుగుతుంది. దాంతో కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఉప్పువల్ల రక్తపోటు కూడా వస్తుందనే విషయం తెలిసిందే.

6. చిప్స్ వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నా వాటిలో ఉండే విషపూరితమైన పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి వాటికి కూడా దూరంగా ఉండడం మంచిది.

7. అధిక బరువు ఉన్నవారు కూడా లివర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ డిసీజ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని సందరాల్లో లివర్ ఫెయిల్ అవుతుంది కూడా.

8. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారికి లివర్ వ్యాధులు వచ్చే అవకాశం 50 శాతం వరకు ఉంటుంది.

9. ఉప్పు ఎక్కువగా తింటే దాంతో బీపీ పెరిగి అది ఫ్యాటీ లివర్ వ్యాధికి దారి తీస్తుంది. కనుక ఉప్పును చాలా తక్కువగా తినడం మంచిది.

10. యాంటీ డిప్రెస్సెంట్స్, మూడ్ స్టెబిలైజర్స్, కార్టికోస్టెరాయిడ్స్, పెయిన్ రిలీవర్స్ వంటి పలు రకాల మెడిసిన్‌లను దీర్ఘ కాలం వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందులను వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

11. క్యాన్సర్ చికిత్స కోసం చేసే కీమోథెరపీ వల్ల కూడా లివర్ చెడిపోతుంది.

12. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వ్యాధులు వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించి చికిత్స చేయించుకోకపోయినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

13. పేగుల్లో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడి అవి తీవ్రతరమైనా లివర్ చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది.

14. క్రిమి సంహారక మందులను వాడి పండించిన కూరగాయలు, పండ్లను తింటే వాటితో ఆ మందులు కూడా మన శరీరంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ మందులు లివర్‌పై ప్రభావం చూపిస్తాయి.

# కళ్లకు వ్యాయామం తప్పనిసరి



**రోజంతా** ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి. కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పుడప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్లు జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్ని చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది.

ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

# క్యారెట్ వల్ల పొందే అదనపు ప్రయోజనాలు

**రోజూ** మనం తీసుకునే కూరగాయలలో ఎన్నో విటమిన్లు మన శరీరానికి లభిస్తున్నం దువల్లే మనం ఆరోగ్యంగా ఉండ గల్గుతున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాటిలో క్యారె ట్‌ను మించింది మరొకటి లేదు. క్యారెట్‌లో ఎన్నో విటమిన్లతోపాటు మన జీవనాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా వున్నాయి. విటమిన్లు, ఖనిజాలు రెండింటి ఉత్తమ సమతౌల్యంగల కూరగాయ క్యారెట్. తాజా క్యారెట్‌లో మనశరీరానికి అత్యంత ముఖ్యంగా కావలసిన 12 ఖనిజ లవణాల సమతౌల్యాన్ని మనం ఇందులో చూడగలం. మితంగా ఉపయోగపడే పరిమాణ ములో క్యారెట్ విటమిన్ బి.సి.జి లను ఇస్తూ శరీరానికి అవసరమైన పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, సోడియం, మాంగనీస్, సిలికాన్, అయోడిన్ లతో పాటు సల్ఫర్, భాస్వరం, క్లోరిన్ వంటి ఖనిజాలను సరఫరా చేస్తుంది. అతి ఉత్తమమైన, సహజమైన కాల్షియం (సున్నం) చక్కటి సమతౌల్యాన్ని అద్భుతంగా ఇది ఇవ్వగలద. క్యారెట్ ప్రయోజనాలు మహిళ కంటే, పురుషులకే ఎక్కువగా ఉన్నాయడంలో ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే పురుషులు, రోజూ ఒక ఆపిల్ తినడం కంటే ఒక క్యారెట్ తినడం వల్ల గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు అంటారు.

పురుషులుతీసుకొనే ఆహారాల్లో మార్కెట్లో ఉండే అన్ని వెజిటేబుల్స్ లో కంటే క్యారెట్స్ లో అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయి. ఆ ప్రయోజనాలేంటని మనకు ఆశ్చర్యం కలగవచ్చు?క్యారెట్ లోని బీటాకెరోటిన్ స్త్రీలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా అధిక ప్రయోజనాలను అంధిస్తుంది. ఆహారనిపుణల ప్రకారం, ఈహెల్తీ వింటర్ వెజిటేబుల్ ను కనీసం వారంలో రెండు సార్లు తీసుకోవాలని అంటున్నారు.

ఈ వింటర్లో ఎదురయ్యే అన్ని ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచే శక్తి సామర్థ్యం క్యారెట్స్ లో పుష్కలంగా ఉంది. క్యారెట్స్‌ను ముఖ్యంగా పురుషుల డైట్ లిస్ లో చేర్చుకోవడానికి ప్రధాన కారణాలేమిటి, వాటి ఆరోగ్యప్రయోజనాలేంటి అన్న విషయాన్ని తెలుసుకోండి. ప్రతి రోజూ క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల పురుషులకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా, 30 ఏళ్ళ వయస్సు దాటిన పురుషులు వారి రెగ్యులర్ డైట్ లో క్యారెట్ ను తప్పనిసరిగా చేర్చుకోవాలి. కాబట్టి, పురుషులు డైట్‌లో క్యారెట్స్ తప్పనిసరి తీసుకోవాలి.

**వీర్యకణాలను మెరుగుపరుస్తుంది:** ఆరోగ్యనిపుణుల ప్రకారం క్యారెట్ లోని అనేక విటమిన్లు, మినరల్స్, కెరోటినాయిడ్స్ పురుషుల్లో వీర్యకణాల క్వాలిటీని మెరుగుపరచడానికి సహాయపడుతం దిని చెబుతున్నారు. కాబట్టి, ఫ్యామిలీ కోసం ప్రయత్నించే వారు వారానికొకసారి క్యారెట్స్ జ్యూస్‌ను తీసుకోవాలి.

**జీర్ణక్రియ:** క్యారెట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . పురుషులు ఎవరైతే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతు న్నారో వారు, వారి రెగ్యులర్ ఆహారంలో రోజుకు రెండు సార్లు క్యారెట్స్ ను జోడించండి.

**స్టొమక్ డిజార్డర్:** పురుషులకు క్యారెట్స్ చాలా ఆరోగ్యకరం. పురుషుల్లో వచ్చే అన్నిరకాల డిజార్డర్స్ ను క్యారెట్స్ నివారిస్తుంది. పురుషుల్లో గ్యాస్ట్రిక్ సమస్యను చాలా తేలికగా నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించుటకు:** పురుషులకు క్యారెట్ యొక్క బెస్ట్ బెనిఫిట్, వారిలో కొలెస్ట్రాల్ ను తగ్గించాడానికి సహాపడుతుంది. ప్రతి రోజూ డిన్నర్ తర్వాత ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ ను తీసుకోండి.

**కళ్ళ ఆరోగ్యానికి :** పురుషులకు ఈ వింటర్ వెజిటేబుల్ యొక్క ముఖ్య ప్రయోజన కంటిచూపును మెరుగుపరుస్తుంది. కంటిచూపును మెరుగుపచడంతో పాటు దీర్ఘకాలిక చూపును మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** గుండెను ఆరోగ్యంగా ఉంచి, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుంది. యారెట్ గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుంది. గుండెల్లో మంటగా ఉంటే క్యారెట్‌ను ఉడకబెట్టండి. దానిని చల్లార్చిన తర్వాత ఒక కప్పు రసంలో ఒక చెంచా తేనెను కలిపి సేవించండి. దీంతో గుండెల్లో మంటగా ఉంటే అది మటుమాయం అవుతుంది.

**దంత సంరక్షణకు:** క్యారెట్ల జ్యూస్ వల్లా, క్యారెట్‌ను పచ్చిగా అలాగే తినడం వల్లా నోటి అల్సర్ నివారణ సాధ్య మవుతుంది. క్యారెట్, టమోటా, బత్తాయి పండ్ల రసాలను సమపాళ్ళలో తీసుకుని రెండు నెలల పాటు క్రమం తప్పకుండా వాడి నట్లయితే, నోటి అల్సర్‌ను పూర్తిగా నివారించవచ్చు.

**వ్యాధినిరోధక శక్తి పెంపునకు:** క్యారెట్‌లో రక్తహీనతను పోగొట్టే గుణం ఉంది. రక్తహీనతకు కూడా క్యారెట్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అధిక పోషక విలువలుండటం వల్ల క్యారెట్‌లో రోగ నిరోధక శక్తి కూడా అధికంగానే ఉంటుంది. ఇందులోని రోగ నిరోధకశక్తి వలన కఠినమైన మొండి రోగాలు, దీర్ఘ వ్యాధులకు సైతం చెక చెప్పవచ్చునం టున్నారు డాక్టర్లు.

# పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?

**నేటి** ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.


ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.



కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్ల తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కునే సమస్య కిడ్నీలో రాళ్ల.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తోంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జ్యూ్యా మీా=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

# వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల..




దిల్లీ: క్రికెట్ అభిమానులు ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ రిలీజ్ అయింది. అక్టోబర్ 5 నుంచి నవంబర్ 19 వరకు జరగనున్న మెగా సమరం దాదాపు 50 రోజులపాటు అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. మొత్తం 10 వేదికల్లో గ్రూప్ దశలో 48 మ్యాచ్‌లు జరగనుండగా.. నాకౌట్ దశలో మూడు మ్యాచ్‌లు ముంబై(సెమీఫైనల్-1), కోల్‌కతా (సెమీఫైనల్-2), అహ్మదాబాద్(ఫైనల్) జరగనున్నాయి. ఇక ఆరంభమ్యాచ్ 2019 వన్డే ప్రపంచకప్ విన్నర్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్ మధ్య అక్టోబర్ 5న అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. అయితే వన్డే ప్రపంచకప్‌లో భాగంగా అహ్మదాబాద్ మొత్తంగా ఐదు మ్యాచ్‌లకు వేదిక కానుంది. ఆరంభ, ఫైనల్ మ్యాచ్‌లతో పాటు మధ్యలో చిరకాల ప్రత్యర్థులుగా భావించే టీమిండియా-పాకిస్తాన్, ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్‌లకు కూడా ఇదే స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక మరో మ్యాచ్ సౌతాఫ్రికా, అఫ్గానిస్తాన్‌ల మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌కు అంతగా ప్రాధాన్యం లేకపోయినప్పటికి మిగతా నాలుగు మ్యాచ్‌లకు టీఆర్పీ రేటింగ్ బద్దలవడం ఖాయం. కాగా అహ్మదాబాద్‌కు కేటాయించిన ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు మ్యాచ్‌లు ఆసక్తికరంగానే సాగుతాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ సెక్రటరీ జై షా మ్యాచ్‌ల ఎంపికలో ఏ మేరకు చక్రం తిప్పాడో స్పష్టంగా అర్థమవుతుంది. తన ఆధిపత్యాన్ని చూపిస్తూ తన సొంత ఇలాకాలో జరిగే ఐదు మ్యాచ్‌లు మంచి ఆసక్తి కలిగించేవే. అందుకే జై షాను సోషల్ మీడియాలో అభిమానులు ట్రోల్ చేయడంతో పాటు మీమ్స్‌తో రెచ్చిపోయారు. "సొంత ఇలాకాలో మంచి మ్యాచ్‌లు పెట్టుకున్నాడు.. బయటి వేదికలకు మాత్రం పనికిరాని మ్యాచ్‌లు కొన్ని ఇచ్చాడు.. తన ఆధిపత్యం ఎంతలా ఉందనేది అర్థమవుతుంది.. మోదీ ఉన్నంతవరకు ప్రతి ప్రతిష్టాత్మక? మ్యాచ్ అహ్మదాబాద్‌కే వెళుతుందన్నది సత్యం" అంటూ పేర్కొన్నారు.

ఈసారి అహ్మదాబాద్ వేదికగా అక్టోబర్ 15న జరగబోయే భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌కు క్రికెట్ చరిత్రలోనే అత్యధిక టీఆర్పీ నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టేడియం సామర్థ్యం లక్ష మంది కాగా.. దాయాదుల మ్యాచ్‌కు లక్షకు పైగా వచ్చే అవకాశముంది. ప్రతిష్టాత్మక ఫైనల్‌తో పాటు మిగతా మ్యాచ్‌లు పరిశీలిస్తే ఆరంభమ్యాచ్ ఇంగ్లండ్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న తొలిమ్యాచ్ తొలిరోజే ఆసక్తిగా మొదలయ్యే చాన్స్ ఉంటుంది. ఇక ఇంగ్లండ్, ఆస్ట్రేలియా నవంబర్ 4న అహ్మదాబాద్‌లో ఆడనున్న మ్యాచ్‌కు కూడా యమా క్రేజ్ ఉంది. వీటితో పాటు ప్రతిష్టాత్మక ఫైనల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

### వన్డే వరల్డ్‌కప్-2023లో టీమిండియా ఆడబోయే మ్యాచ్‌ల వివరాలు

వన్డే వరల్డ్‌కప్-2023 షెడ్యూల్‌ను ఐసీసీ కొద్దిసేపటి క్రితం విడుదల చేసింది. భారత్‌లో జరిగే ఈ మెగా టోర్నీ అక్టోబర్ 5న మొదలై నవంబర్ 19న ముగుస్తుంది. టోర్నీ ఆరంభ, ఫైనల్ మ్యాచ్‌లకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదిక కానుంది. టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇంగ్లండ్.. రన్నరప్ న్యూజిలాండ్‌తో తలపడుతుంది.

**భారత్ ఆడబోయే మ్యాచ్‌ల వివరాలు..**

అక్టోబర్ 8: ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా (చెన్నై)
అక్టోబర్ 11: ఇండియా వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్ (ఢిల్లీ)
అక్టోబర్ 15: ఇండియా వర్సెస్ పాకిస్తాన్ (అహ్మదాబాద్)
అక్టోబర్ 19: ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్ (పూణే)
అక్టోబర్ 22: ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ (ధర్మశాల)
అక్టోబర్ 29: ఇండియా వర్సెస్ ఇంగ్లండ్ (లక్నో)
నవంబర్ 2: ఇండియా వర్సెస్ క్వాలిఫయర్-2 (ముంబై)
నవంబర్ 5: ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా (కోల్‌కతా)
నవంబర్ 11: ఇండియా వర్సెస్ క్వాలిఫయర్-1 (బెంగళూరు)

**నాకౌట్ మ్యాచ్‌ల వివరాలు..**

నవంబర్ 15: సెమీఫైనల్-1 (ముంబై)
నవంబర్ 16: సెమీఫైనల్-2 (కోల్‌కతా)
నవంబర్ 19: ఫైనల్ (అహ్మదాబాద్)

# 92 వ వార్డులో పర్యటించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ మంగళవారం 8వ జోన్ 92వ వార్డు పరిధిలోని గోపాలపట్నం ఆర్.ఆర్. వెంకటాపురం, కరపపాలెం, నరవ మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్ తదితర ప్రాంతాలలో కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్ రావు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వెంకటాపురం, కరపపాలెంలో పారిశుధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పారిశుద్ధ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతిరోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ జరుగుతున్న తీరును ఆరా తీశారు. నిర్ణీత సమయానికే క్లాప్ వాహనాలు నిర్దేశించిన పాయింట్లలో ఉండాలని ఆదేశించారు. వెంకటాపురంలో కాలువలలో వ్యర్థాలు అధికంగా ఉన్నాయని మధ్యాహ్నం పారిశుద్ధ కార్మికులచే వాటిని తీయించాలని ఆదేశించారు. గోపాలపట్నం నుండి సింహాచలం వెళ్లే ప్రధాన రహదారి, అలాగే ఇందిరా నగర్, జ్యోతినగర్ కాలనీలోని రహదారి కూడా వెడల్పు చేయాలని, కరపపాలెం పార్కు అభివృద్ధి పరచాలని, వెంకటాపురం నుండి కొత్తపాలెం మీదుగా నరవకు వెళ్లే రహదారులు ఆధునికరించాలని, వెంకటాపురం బరియల్ గ్రౌండ్ ను ఆధునికరించాలని, నరవ గెడ్డ ఆధునీకరణ తదితర పనులు చేపట్టాలని కమిషనర్ దృష్టికి కో-ఆప్షన్ సభ్యులు తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ కొన్ని పనులకు అంచనాలు తయారు చేయాలని, మరికొన్ని పనులు అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పర్యవేక్షణ ఇంజనీర్ రామ్మోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ సంతోషి, ఏఎంఓహెచ్ రాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల ద్వారా నిరంతర పౌర సేవలు అందించండి

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాల ద్వారా నిరంతరం పౌర సేవలు అందించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. మంగళవారం ఆమె గాజువాక జోనల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎస్.సి. కాలనీ లోని సచివాలయం నెంబర్ 1086424 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యదర్శుల హాజరు మూమెంట్ రిజిస్టర్ డైరీల తో పాటు కార్యదర్శులు వేసుకునే డ్రెస్ కోడ్ ను పరిశీలించి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సౌలభ్యం కొరకు దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ ప్రవేశపెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, దానిని నిర్వీర్యం చేయకుండా కార్యదర్శులు ప్రజల అవసరాలను తీర్చాలని ఆదేశించారు. ప్రజలు పెట్టుకున్న స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ప్రజలకు అందించే ఇళ్ల పట్టాలు, పింఛన్, జగనన్న తోడు, విద్యాదీవన తదితర సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందేటట్లు చూడాలన్నారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ద్వారా ప్రజలు పెట్టుకున్న ఆర్జీలను నిర్ణీత సమయానికే పరిష్కరించేలా చర్యలు తీసుకొని ప్రజల మన్ననలు పొందాలన్నారు.

# విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**- పేద ప్రజలకి అందుబాటులో మెరుగైన వైద్యం.**

**- జిల్లా ఇంచార్జి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖా మంత్రి విడదల రజని.**

**- 87 వ వార్డు, కణితి లో రూ. 1.75 కోట్లతో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రం ను ప్రారంభించిన మంత్రి**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విద్య, వైద్య రంగాలకు ఈ ప్రభుత్వం ఎంతగానో ప్రాధాన్యతనిస్తుందని, అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రులను ముఖ్యమంత్రి గ్రామస్థాయి నుంచి టీచింగ్ ఆస్పత్రి వరకు అన్ని స్థాయిల్లో అద్భుతంగా తీర్చిదిద్దారని జిల్లా ఇంచార్జి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖా మంత్రి విడదల రజని పేర్కొన్నారు. మంగళవారం మంత్రి విడదల రజని విశాఖలో పర్యటించారు.గాజువాక మండలం, 87 వ వార్డు, కణితి అర్.హెచ్ కాలనీ లో రూ. 1.75 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి విడదల రజని మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు ఈ ప్రభుత్వం ఎంతగానో ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఈ ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు విధుల్లో ఉంటారని, ఆశావర్కర్లు, ఏఎన్ ఎంలు, అటెండర్లు కాకుండానే మొత్తం 14 మంది వైద్య సిబ్బంది ఇక్కడ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని వివరించారు. ఈ పీహెచ్‌సీలో ఇకపై 215 మందులు, 65 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ పీహెచ్‌సీల్లో గతంలో మనం ఎప్పుడూ చూడని విధంగా ఓపీ, టెలీమెడిసిన్, ఈహెచ్ ఆర్, వైద్య పరీక్షలు, స్పెషాలిటీ వైద్య సేవలు, ఉచితంగా మందులు లాంటి సేవలు ఇకపై అందుతాయని వివరించారు. ప్రజలకు 24 గంటలూ సేవలు అందిస్తుందన్నారు.ఒక్క కణితి గ్రామంలోనే కాకుండా ఈ రాష్ట్రంలోని అన్ని పీహెచ్‌సీలను

ఇలానే అభివృద్ధి చేశామని చెప్పారు. మొత్తం1125 పీహెచ్‌సీలల ఆధునికీకరణ, నూతన భవనాల నిర్మాణం కోసం రూ.670 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. రాష్ట్రంలో 10,032 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను నిర్మిస్తున్నామని తెలిపారు. అందుకోసం ఏకంగా రూ.1692 కోట్లనుఖర్చు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 121 సీహెచ్‌సీలు, 42 ఏరియా ఆస్పత్రుల ఆధునికీకరణ కోసం మొత్తం రూ.1,223 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వైద్య కళాశాలల నిర్మాణం కోసం రూ.8,500 కోట్లు ఖర్చు చేసేందుకు సైతం ప్రభుత్వం వెనుకాడటం లేదని వెల్లడించారు. టీచింగ్ ఆస్పత్రుల ఆధునికీకరణకు ఏకంగా రూ.3820 కోట్లు కేటాయించారని వివరించారు. ఇలా 16,855 కోట్ల రూపాయల ఖర్చుతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి ఆస్పత్రుల వరకు మొత్తం అన్నింటినీ అభివృద్ధి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రివైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్న సామాన్య ప్రజలందరూ ఈ పిహెచ్సి ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. అన్ని వార్డులలో పట్టణ ఆరోగ్య కేంద్ర సేవలు: మేయర్ గొలగాని హరి వెంకట కుమారి. జీవీఎంసీ పరిధిలో ఉన్న అన్ని వార్డులలో ప్రజలందరికీ వైద్యం అందించేందుకు పట్టణ ఆరోగ్య కేంద్రాలు నిర్మించడం జరిగిందని అన్నారు. ప్రజలకు అందుబాటులో వారి ప్రాంతంలోనే ఈ ఆసుపత్రులు నిర్మాణం జరిగినట్లు తెలిపారు. ప్రజలందరూ వినియోగించుకోవాలని మేయర్ కోరారు.

**సామాన్య ప్రజలకు కార్పొరేట్ వైద్యం : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి.**

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని గారు ఈ ఆరోగ్య కేంద్రాలను నిర్మాణాలు గావించి ప్రారంభించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు . మంత్రిగారు చొరవతో ఇది సాధ్యమైంది అని అన్నారు. ఇక్కడ నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రాలు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఉన్నాయని, ప్రజలందరూ ఈ సౌకర్యాలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, , జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , డిఎం హెచ్వో జగదీశ్వరరావు, అర్ ఎస్.ఇ కాంతిమతి, కార్పొరేటర్లు ఇతర అధికారులు, వైద్య శాఖ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.



# గాజువాకలో ముగ్గురు ఇంటర్ విద్యార్థులు మిస్సింగ్



గాజువాక (విజయభాను న్యూస్) : ఓ ప్రయివేట్ కళాశాలకు చెందిన ముగ్గురు ఇంటర్ విద్యార్థులు అదృశ్యం అయ్యారు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....ఆ ముగ్గురు విద్యార్థులు ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఈ నెల 24వ తేదీన ఇంటి నుంచి బయలుదేరి కళాశాలకు వెళ్లకుండా కే.కోటపాడు వెళ్లారు. అక్కడ నుంచి మళ్లీ తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# జీవన ప్రమాణాల మెరుగుపరిచాం

శ్రీకాకుళం, : పెద్దపాడు - 2 సచివాలయం పరిధిలోని,తంగివానిపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు నిర్వహించారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదలకు కృషి చేస్తున్నామని అన్నారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య,వైద్యం అందించడమే అసలైన అభివృద్ధి అని చెప్పారు. ఇంకా ఆయనేం అన్నారంటే ప్రజలకు రేపటి గురించి ధీమా ఉండాలి అన్న ఉద్దేశంతో వారి పిల్లలు మంచి విద్యావంతులు అయి ఉండాలి అన్న సంకల్పంతో పనిచేస్తూ ఉన్నాం. ఈ క్రమంలోనే నాడు - నేడు పేరిట పాఠశాలలను ఆధునిక వసతులతో తీర్చిదిద్దాం. ఇది సంపూర్ణ అభివృద్ధికి సంకేతం. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఎవ్వరూ కూడా ఆకలి తో కానీ, నిరాశ తో కానీ ఉన్న దాఖలాలు లేవు. అందరికీ ప్రభుత్వమే తోడుగా ఉంది. 9 నెలలు ఉచితంగా ఇంటి వద్దకే రేషన్ తీసుకు వచ్చి ఇచ్చిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కుతుంది.

అలానే ప్రభుత్వాస్పత్రుల్లో బెడ్స్ పెంచాము. ఆక్సిజన్ సిలిండర్లు కూడా అందుబాటులో ఉంచాము. ఇక సంక్షేమ పథకాల అమలు విషయానికే వస్తే.. ఇందుకు సంబంధించి పైసా లంచం ఎవ్వరూ.. మీ నుంచి తీసుకోలేదు. మధ్యవర్తుల ప్రమేయం అన్నది లేనేలేదు. ఇవాళ ప్రజల్లో ఉన్న సంతోషం నాలుగు సంవత్సరాల క్రితం లేదు. ఆ రోజు పిల్లలను ఎలా చదివించాలి అని తర్జన,భర్జన పడేవారు. ఇంట్లో ఎవరికైనా ఆరోగ్య సమస్య వస్తే ఆస్పత్రులకు తిప్పలేక భారంగా భావించేవారు. ఇవన్నీ గతం. కానీ ఇప్పుడు జగన్ సీఎం అయ్యాక ఆ పరిస్థితి పూర్తిగా మార్చేశారు. అలానే వృద్ధుల విషయమై కూడా భరోసా ఇచ్చారు. తమను ఎవ్వరు చూసినా,చూడకపోయినా ఒకటో తారీఖు నాటికి మాకు పెన్షన్ వస్తుంది అనే ధైర్యం వారిలో ఉంది. మాకు ప్రభుత్వం అండగా ఉంది అని ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. అలానే పేద,ధనిక అనే తారతమ్యం అన్నది లేకుండా అందరూ చదువుకునే రోజులు వచ్చాయి. అమ్మ ఒడి ద్వారా తల్లుల ఖాతాల్లో ఏటా డబ్బులు జమ చేస్తున్నాము. మీ పిల్లల విద్యకు ఆర్థిక పరిస్థితి అడ్డు కాకూడదు అని ఈ విధంగా చేస్తున్నాము.

పాలించే ప్రభుత్వం ద్వారానే ప్రజల జీవన ప్రమాణం మెరుగు పడుతుంది. చంద్రబాబు రైతులనూ, మహిళా సంఘాలనూ 2014 లో మోసం చేశారు. ప్రజాధనాన్ని జగన్ వృథా చేస్తున్నారన్న చంద్రబాబు, ఈ రోజు ఆయన పథకాలనే కాపీ కొడుతున్నారు. ఎన్నికల ముందు,తరువాత కూడా మాటకు నిలబడిన వ్యక్తి సీఎం జగన్ మాత్రమే. చంద్రబాబు మోసం చేసిన మహిళా సంఘాలకు సీఎం జగన్ బాసటగా నిలిచారు. ఆ రోజు తన పాద యాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే మూడు వాయిదాల్లో వారి రుణాలను బ్యాంకులకు చెల్లించారు. మరొక దఫా చెల్లించాల్సి ఉంది. అది కూడా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారు. అలానే రైతులను కూడా చంద్రబాబు మోసం చేస్తే, జగన్ అండగా ఉన్నారు. ఇక తంగివానిపేట గ్రామ పరిధిలో 1200 మందికి ఇల్లు కట్టించి ఇచ్చాము. గ్రామంలో 600 మందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చాము. 23 లక్షల రూపాయలు వెచ్చించి పొందర వీధిలో ఇళ్ళ పై నుంచి వెళ్తున్న,అనేక ప్రమాదాలకు తావిస్తున్న హై టెన్షన్ వైర్లను తొలగించామన్నారు. అలానే వంశధార ఫేజ్ - 2 పూర్తి కావస్తోందని, గ్రామాల్లో చెరువులు ఇక ఎండే పరిస్థితులు ఉండవు అని అన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com